జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 08, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## రాష్ట్రపతిని కలిసిన చంద్రబాబు, పవన్, ఎన్డీఏ నేతలు

దిల్లీ: గౌరవ రాష్ట్రపతి ముర్మును టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, ఇతర ఎన్డీఏ నేతలు కలిశారు. ఎన్డీఏ లోకసభా పక్ష నేతగా మోదీని ఎన్నుకున్నామని, ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు.







# పదవులు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం

- ధ్వంసమైన రాష్ట్రానికి కేంద్ర దన్ను కావాలి
- 90 శాతం నిధులు కేంద్రం భరించాలి
- మౌలిక రంగంలో ఏపీకి పెద్దపీట
- ఎన్డీయే నేతలకు చంద్రబాబు స్పష్టీకరణ
- స్పీకర్ సహా మూడు పదవులపై ఊహాగానాలు
- అసలు అవి చర్చకే రాలేదంటున్న టీడీపీ వర్గాలు
- ఎన్ని పదవులు కావాలని ప్రతిపాదించిన ఎన్డీయే
- జనసేన పక్షాన బాలశౌరికి అవకాశం?
- శనివారం నాటికి స్పష్టత?
- టీడీపీ ఎంపీలను ఢిల్లీలోనే ఉండమన్న బాబు
- రాష్ట్రపతిని కలసిన బాబు-పవన్

(మార్తి సుబ్రహ్మణ్యం)


టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు మరోసారి స్థితప్రజ్ఞత-ప్రాప్తకాలజ్ఞత కలగలసి ప్రదర్శించారు. కోరినన్ని కేంద్రమంత్రి పదవులు ఇచ్చేందుకు ఎన్డీయే సిద్ధంగా ఉన్నప్పటికీ.. చంద్రబాబు మాత్రం, అచ్చంగా రాష్ట్ర ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. శుక్రవారం ఢిల్లీ వేదికగా జరిగిన పరిణామాలన్నీ, ఏపీ ప్రయోజనాలకు పెద్దపీట వేసే కోణంలోనే జరిగినట్లు తెలుస్తోంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఎన్డీయే సమావేశానికి హాజరైన చంద్రబాబు తర్వాత బీజేపీ అధ్యక్షుడు నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. వారు టీడీపీకి ఎన్ని పదవులు కావాలని కోరారు. మిగిలిన భాగస్వామ్య పక్షాలను కూడా, బీజేపీ అదే కోరింది. అయితే తనకు మంత్రి పదవులు తీసుకోవడం కంటే.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు-పవన్ రాష్ట్రపతిని కలసి ఎన్డీయేకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలు కోలుకోలేనంత ధ్వంసమయినందున, మళ్లీ వాటిని గాడిలో పెట్టేందుకు, కేంద్ర దన్ను అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రోడ్లు ధ్వంసమయ్యాయని, అలాంటి మౌలిక రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కేంద్ర ప్రాయోజిత పథకాలలో, ఏపీకి మినహాయింపు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్రం అన్ని రాష్ట్రాలకు 60-40 శాతం నిష్పత్తిలో నిధులు ఇస్తున్నాయి. అంటే 60 శాతం నిధులు కేంద్రం భరిస్తే, మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్రప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది. మిగతా.. 2లో

## రామోజీరావు ఆరోగ్య పరిస్థితి విషమం

- వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స
- హెల్త్ బులెటిన్ కోసం ఎదురుచూపులు
- త్వరగా కోలుకోవాలి: నారా లోకేష్



హైదరాబాద్: ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావు ఆరోగ్య పరిస్థితి విషమిం చింది. ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. గత కొంతకా లంగా ఆరోగ్య సమస్యలతో ఆయన బాధపడుతున్నారు. ఇటీవలే గుండె సంబంధిత వ్యాధుల కోసం స్టంట్ వేశారు. శు క్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమ యంలో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పి టల్‌కు తరలించారు. ప్రస్తుతం మిగతా.. 2లో


## స్టాక్ మార్కెట్ దేవుడు చంద్రబాబు

- బాబుతో పడిలేచిన స్టాక్‌మార్కెట్

అమెరికాలోని ఎస్ & పి గ్లోబల్ మార్కెట్ స్క్రీన్ పై.. నిన్నటి నుండి స్టాక్ మార్కెట్లు కోలుకోవడానికి కారకుడు అంటూ.. మన తెలుగు జాతి నాయకుడు నారా చంద్రబాబు నాయుడిని చూపుతూ.. పొగుడుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో మన తెలుగు వాడి ఖ్యాతి, మన తెలుగు ప్రజలందరికీ దక్కిన గౌరవంగా భావించాలి. ప్రపంచవ్యాప్తంగా ఆయనను అభిమానించే వారు ఉన్నారు. కాబట్టి, మనకు ఈ దృశ్యాన్ని ఫోటో తీసి పంపారు.




## సీఎంఓ అధికారులపై బదిలీ వేటు



- పూనం, ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తా బదిలీ
- సంజయ్, కొల్లి, వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డిపై వేటు
- జీఏడీకి రిపోర్టు చేయాలని సీఎస్ ఆదేశం

అమరావతి: ఐదేళ్ల జగన్ పాలనలో ఓవరాక్షన్ చేసిన అధికారులపై దశలవారీగా వేటు పడుతోంది. జగన్ ఆదేశాలతో టీడీపీని వివిధ రకాలుగా వేధించి బదిలీ అయిన అధికారులకు, సమీప భవిష్యత్తులో ఎలాంటి పోస్టింగులు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాజాగా ఏకంగా సీఎంఓలో పనిచేస్తున్న ముగ్గురు కీలక అధికారులపై సీఎస్ బదిలీ వేటు వేశారు. పూనం మాలకొండయ్య, ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తాను తక్షణం జీఏడీలో రిపోర్టు చేయాలని, సీఎస్ నీరబ్‌కుమార్ ఆదేశించారు. వీరిలోముత్యాల మిగతా.. 2లో



## అమెరికాతో హైదరాబాద్ బంధం బలమైనది

- ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని పరిమళింపజేసింది
- అక్కడ శరవేగంగా తెలుగు భాష విస్తరిస్తోంది
- అమెరికా స్వాతంత్ర వేడుకల్లో మల్లు భట్టివిక్రమార్క

హైదరాబాద్: అమెరికాతో హైదరాబాద్ బంధం బలమైందని, రాబోయే రోజుల్లో ఇది మరింత బలోపేతం అవుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. యునైటెడ్ స్టేట్స్ కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చి బౌలిలోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన యుఎస్ 248వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్, యుఎస్ ఎంబర్సీ రేర్ అడ్మిరోల్ స్వాగతం పలికారు. మిగతా.. 2లో



## భారతీరెడ్డి చేతికి వైసీపీ పగ్గాలు?

- లోక్‌సభకు జగన్?
- అసెంబ్లీకి జగన్ డుమ్మా?
- అవినాష్‌తో రాజీనామా ?
- పులివెందుల బరిలో భారతీరెడ్డి?
- వైసీపీలో కొత్త చర్చ

(మహానాడు ప్రత్యేక ప్రతినిధి)

ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం మూట కట్టుకున్న వైసీపీకి కొత్త అధ్యక్షురాలు రానున్నారా? పార్టీ అధినేత జగన్ లోక్‌సభకు వెళ్లేందుకు మిగతా.. 2లో

### ఆంధ్రప్రదేశ్ కొత్త సీఎస్‌గా
## నీరభ్ కుమార్

- కొత్త ప్రభుత్వం ఏర్పాటు ముందు కీలక మార్పులు
- బదిలీపై వెళ్లిన జవహర్‌రెడ్డి..ఆ వెంటనే ఉత్తర్వులు
- సీఎంవో టీమ్‌పైనా కొనసాగుతున్న కసరత్తు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కొత్త సీఎస్‌గా నీరభ్ కుమార్ నియమితుడయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. 1987 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో చంద్రబాబు హయాంలో కీలక శాఖలకు ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శిగా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు సీఎస్‌గా మిగతా.. 2లో



## వైసీపీ కవ్వింపు చర్యలపై సంయమనం పాటించాలి

- దాడులు, ప్రతి దాడులు జరగకుండా చూడాలి
- ఎమ్మెల్యేలు, నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశం

అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడక్కడా జరుగుతున్న వైసీపీ కవ్వింపు చర్యలు, దాడులపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. కొన్ని చోట్ల వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, ఘర్షణల మిగతా.. 2లో



## ఎమ్మెల్సీ ఎన్నికలో మల్లన్న గెలుపు

హైదరాబాద్: నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో, కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవన్ ఉరఫ్ తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. ఆయన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిపై గెలిచారు.

ఆయన రెండో ప్రాధాన్యతా ఓటులో మల్లన్నతో పోటీ పడ్డారు. దానితో మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోపోయినప్పటికీ మలన్న గెలిచారు. ఈ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి ఎలిమినేట్ అయ్యారు. కాగా తన ఓటమిని అంగీకరించిన రాకేష్‌రెడ్డి.. నైతికంగా తానే గెలిచానని వ్యాఖ్యానించారు.

## తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తె

- భారీగా చేపల విక్రయాలు



హైదరాబాద్: మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యం సిద్ధిస్తుందని కొందరు నమ్ముతారు. డిమాండ్ నేప థ్యంలో వ్యాపారులు పెద్ద ఎత్తున చేప లను దిగుమతి చేస్తారు. నగరం లోనే అతి పెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కె ట్‌కు మృగశిర కార్తెకు మిగతా.. 2లో



విద్యుత్ శాఖలో రూ.15 వేల కోట్ల దోపిడీ

6లో



వాసుదేవరెడ్డి నివాసంలో సీఐడీ సోదాలు

6లో



వాలంటీర్ల వ్యవస్థలో మార్పులు

6లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 08, జూన్ 2024

## రామోజీరావు ఆరోగ్య పరిస్థితి విషమం

(మొదటిపేజీ తరువాయి..)

వెంటిలేటర్‌పై చికిత్సలు అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, మరికొన్ని గంటలు గడిస్తే గాని చెప్పలేమ ని వైద్యులు చెబుతున్నారు. కుటుంబసభ్యులు హెల్త్ బులిటెన్ కోసం ఎదురు చూస్తున్నారు. అస్వస్థతకు గురైన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు త్వర గా కోలుకోవాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రార్థించారు.

## అమెరికాతో హైదరాబాద్ బంధం బలమైనది

(మొదటిపేజీ తరువాయి..)

అనంతరం యుఎస్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి ప్రసంగించారు. ఈ వేడుకలకు తనను ఆహ్వానించిన అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లారెన్స్ కు ధన్యవాదాలు తెలిపారు. అమెరికా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రపంచం మొత్తానికి పండుగ అని తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం అతివేగంగా విస్తరిస్తున్న భాష ఏద్కెనా ఉందా అంటే అది తెలుగు భాష మాత్రమేనని, రాబోయే రోజుల్లో తాను ఇలాంటి వేడుకల్లో తెలుగులోనే మాట్లాడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. అమెరికా, భారత్ మధ్య స్నేహం విషయానికొస్తే హైదరా బాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. వ్యాపారం, సంస్కృతి వంటి విషయాల్లో తెలంగాణ అమెరికా మధ్య బలమైన బంధం ఉందని, ఇవి రోజురోజుకు బలపడి మరింత బలమైన బంధం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం భారత్‌లో ఎన్నికలు ముగియగా రాబోయే సంవత్సరం అమెరికాలో ఎన్నికలు జరగనున్నాయి..ఆ ఎన్నికల్లో అమెరికాల్లో మంచి ఫలితాలను సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## ఏపీలో తొలగింపు.. మరుసటి రోజే తెలంగాణలో పదవి


- తెలంగాణ నీటిపారుదల శాఖ సలహాదారుగా ఆదిత్యనాథ్ దాస్

హైదరాబాద్, మహానాడు: ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ కు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి ఇచ్చింది. ఆయన్ను రాష్ట్ర నీటిపారుదల శాఖకు సలహాదారుగా నియమించింది. జగన్ ప్రభుత్వంలో ప్రధాన సలహా దారుగా ఉన్న ఆయన్ను నిన్ననే అక్కడి ప్రభుత్వం తొలగించింది. మరుసటి రోజే తెలంగాణ ప్రభుత్వం సలహా దారుగా నియమించడం విశేషం.



## 5 రోజుల్లో 579 కోట్లు సంపాదించిన నారా భువనేశ్వరి!


హైదరాబాద్, మహానాడు: ఏపీలో చంద్రబాబు ఘన విజయంతో హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ షేర్లు గత 5 రోజుల్లో రికార్డు స్థాయిలో 55% పెరిగాయి. ఇవాళ కూడా 10% పెరిగి అప్పర్



సర్క్యూట్‌ని తాకాయి. జూన్ 3న (ఎన్నికల ఫలితాలకు ముందు రోజు) రూ.424గా ఉన్న హెరిటేజ్ షేర్.. ఇవాళ రూ.661కి చేరింది. తద్వారా ఆ కంపెనీ ప్రమోటర్ భువనేశ్వరి సంపద 5 రోజుల్లో రూ.579 కోట్లు పెరిగినట్లు తెలుస్తోంది. హెరిటేజ్ లో భువనేశ్వరి 24.37 శాతం వాటాను కలిగి ఉన్నారు.

## కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న వేదవ్యాస్ దంపతులు

విజయవాడ : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంచనాల కమిటీ మాజీ చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ గారి దంపతులు శుక్రవారం సాయంత్రం విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదలతో





స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే తీర్థ ప్రసాదాలు కూడా అందజేశారు.

## జవహర్ రెడ్డికి ఈనెల 27 వరకూ ఆర్జిత సెలవు మంజూరు

అమరావతి,7 జూన్: మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డికి ఈనెల 7వ తేదీ నుండి 27వ తేదీ వరకూ అనగా 21 రోజుల పాటు ఆర్జిత సెలవు మంజూరు చేస్తూ సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టీ సంఖ్య 1058 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.డా.కెఎస్.జవహర్ రెడ్డి ఆర్జిత సెలవు మంజూరు చేయాల్సిందిగా గురువారం ప్రభుత్వానికి దరఖాస్తు చేసిన నేపధ్యంలో ఆమేరకు అఖిల భారత లీవ్ రూల్స్ 1955 ప్రకారం ఆర్జిత సెలవు మంజూరు చేస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. సెలవు అనంతరం డా.జవహర్ రెడ్డి తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా సిఎస్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# పదవులు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి..)

అయితే తమ రాష్ట్రానికి 90 శాతం నిధులు కేంద్రం ఇస్తే, తమ వాటాగా 10 శాతం ఇస్తామని ప్రతిపాదించారు. ఆర్థికంగా గాయపడిన రాష్ట్రానికి, ఏ శాఖల నుంచి ఎక్కువ నిధులు వచ్చే అవకాశాలు న్నాయో, వాటిని ఏపీకి అందించాలని బాబు సూచించారు. పైగా ఎన్డీయే కూటమి ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడం కేంద్రప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. 'నేను ఈ సమయంలో నా పార్టీకి వచ్చే మంత్రి పదవుల గురించి ఆలోచించడం, చర్చించడం భావ్యం కాదు. గాయపడ్డ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం నాముందున్న సవాలు. నాపై ఏపీ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. జగన్ అంతగా ఖజానాను ఊడ్చివెళ్లారు. దానిని భర్తీ చేయడం కూటమిగా మన బాధ్యత. అది ఎంత త్వరగా చేస్తే మనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టినవాళ్లవుతాం. ముందు నాకు రాష్ట్ర ప్రయోజనాలు. ఆ తర్వాతే పార్టీ ప్రయోజనాలు. రాజకీయ అంశాలపై నా అభిప్రాయం ముందే చెప్పాను. దానిపై చర్చించి మీరే నిర్ణయం తీసుకోండి" అని చంద్రబాబు బీజేపీ అగ్రనేతలకు విస్పష్టంగా చెప్పారు.

కాగా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో..సోషల్‌మీడియాలో అనేక ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. టీడీపీకి ఒక క్యాబినెట్, రెండు సహాయమంత్రులతో పాటు, స్పీకర్ పదవులు ఇచ్చే అవకాశం ఉందన్న ప్రచారం జరిగింది. ఆ ప్రకారంగా రామ్మోహన్‌నాయుడుకు, లోక్‌సభ స్పీకర్ అయ్యే అవకాశాలున్నాయన్న ప్రచారం జోరుగా సాగింది. గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రె డ్డికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందన్న చర్చ జరిగింది. అయితే అసలు అలాంటి చర్చనే రాలేదని, శనివారం నాటికి దానిపై స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెప్పాయి.

బాబు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో టీడీపీ ఎంపీలు ఆయనతో భేటీ అయ్యారు. అందరినీ ఢిల్లీలోనే ఉండమని ఆదేశించారు. 'మీ అందరూ కొత్తవాళ్లు. రేపు ఇక్కడే ఉండండి. నేను మళ్లీ ఎల్లుండి వస్తాను. ఇక్కడ అన్నీ గమనించండి' అని సూచించారు. అయితే ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి తిరుమల దర్శనం కోసం వెళ్లి, మళ్లీ శనివారం సాయంత్రానికి ఢిల్లీకి చేరనున్నారు.

ఇదిలాఉండగా జనసేన నుంచి ఒక కేంద్ర మంత్రి పదవి దక్కవచ్చంటున్నారు. ఆ ప్రకారంగా బాలశౌరికి, కేంద్ర సహాయమంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది. అయితే దానిపై కూడా స్పష్టత రాలేదు.

# భారతీరెడ్డి చేతికి వైసీపీ పగ్గాలు?

(మొదటిపేజీ తరువాయి..)

సిద్ధమవుతున్నారా? ఆయన భార్య భారతరెడ్డికి పార్టీ పగ్గాలందించే యోచన చేస్తున్నారా?.. ఇదీ ఇప్పుడు వైసీపీ వర్గాల్లో జరుగుతున్న సరికొత్త చర్చ.

వైనాట్ 175? వైనాట్ కుప్పం? అని అతిగా మాట్లాడి కుప్పకూలిన వైసీపీకి కొత్త నాయకురాలు రాబోతోందన్న చర్చ ఆ పార్టీ వర్గాల్లో మొదలయింది. నిన్నటి నుంచి ఇది సీనియర్ల మధ్య జోరుగా జరుగుతోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. వైసీపీ అధ్యక్షురాలిగా జగన్ భార్య భారతీరెడ్డిని నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ పరాజయ నేపథ్యంలో మహిళ నాయకురాలిగా ఉండటమే మంచిదన్న చర్చ జరుగుతోంది.

పైగా 151 సీట్లతో ముఖ్యమంత్రిగా ఎదురులేకుండా పాలించిన జగన్, ఇప్పుడు కనీసం ప్రతిపక్షనేత హోదా కూడా లేకుండా, అసెంబ్లీలోకి అడుగుపెట్టడంపైనా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ప్రభుత్వాన్ని ఎండకట్టేందుకు సరిపడా ఎమ్మెల్యేల సంఖ్య లేకుండా.. అతి త క్కువ సమయం మాత్రమే లభించే ప్రతిపక్ష నేత పాత్రలో, జగన్ ఇమడలేరని పలువురు సీనియర్లు బహిరంగంగానే చెబుతున్నారు. పైగా సభలో ఒక చిన్న గదిలో కూర్చునేందుకు ఆయన అహం ఒప్పుకోదంటున్నారు. 40శాతం ఓట్లు వచ్చినప్పటికీ, శాసనసభలో 11 సీట్లు మాత్రమే ఉన్నందున.. బయట ఎంత స్వేచ్ఛగా మాట్లాడినప్పటికీ, సభలో మాత్రం పార్టీ వాణి వినిపించటం సాధ్యం కాదంటున్నారు. పైగా జగన్‌కు టీడీపీ ప్రభుత్వం నిబంధనల మేరకే అవకాశం ఇస్తుంది కాబట్టి.. అసలు జగన్ అసెంబ్లీకి అడుగుపెట్టాలా? వద్దా? అన్న చర్చ కూడా జరుగుతోందట.

దీనిపై పార్టీ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. కొద్దిమంది సీనియర్లు మాత్రం.. తక్కువ సంఖ్యాబలం ఉన్నప్పటికీ, ప్రజాతీర్పుమేరకు, సభకు వెళ్లి పోరాడటమే మంచిదని సూచించారట. కానీ ఎక్కువమంది మాత్రం, అంత స్వల్ప సంఖ్యతో జగన్ సభలో అడుగుపెట్టడం వలన అవమానాలు ఎదురయ్యే అవకాశాలే ఎక్కువ అని సూచిస్తున్నారు.

జగన్ వల్ల అవమానాలు ఎదుర్కొన్న చాలామంది ఇప్పుడు సభలో ఉన్నందున, వారంతా జగన్‌ను ర్యాగింగ్ చేస్తారని కూడా హెచ్చరించినట్లు సమాచారం. పార్టీ వర్గాలు మాత్రం ప్రమాణ స్వీకారం తర్వాత, జగన్ అసెంబ్లీకి వచ్చే అవకాశాలు ఏమాత్రం లేవని చెబుతున్నారు.

జాతీయ రాజకీయాల్లో పరిణామాలు మారే అవకాశం ఉన్నందున, జగన్ లోక్‌సభకు వెళ్లటం ద్వారా, రాష్ట్రంలో పార్టీ ఉనికిని కాపాడుకోవచ్చన్న ఆలోచన ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీకి లోక్‌సభలో నాలుగు స్థానాలే ఉన్నప్పటికీ, రాజ్యసభలో మాత్రం 9 మంది ఎంపీలు ఉన్నారు.

అంటే మొత్తం పార్లమెంటులో 13 మంది సంఖ్యాబలం ఉంటుంది. రాజ్యసభలో బీజేపీబలం అంతంత మాత్రమే కావడంతో, నెంబర్‌గేమ్‌తో ఉనికి కాపాడుకోవచ్చన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం ద్వారా. రాష్ట్రంలో పార్టీని కాపాడుకోవచ్చన్న వ్యూహం కూడా లేకపోలేదంటున్నారు.

ఇదిలాఉండగా పార్టీ పగ్గాలు భారతీరెడ్డికి ఇచ్చే అవకాశం ఉందన్న చర్చ మాత్రం జోరుగా సాగుతోంది. ఇప్పటిదాకా ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లో లేనప్పటికీ, తెరవెనుక పులివెందుల రెడ్ల సహాయంతో పాలించింది ఆమేనన్న ప్రచారం లేకపోలేదు.

"నిజం చెప్పాలంటే పార్టీని నడిపించింది జగన్ గారు కాదు. భారతీరెడ్డి. కడప జిల్లాకు చెందిన సజ్జల, ధనుంజయరెడ్డి, అవినాష్‌రెడ్డి అని అందరికీ తెలుసు. అందుకే జగన్‌గారు సొంతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోయారన్న సంగతి బయటవాళ్లకు ఎంత మందికి తెలుసు" అని ఒక తూర్పుగోదావరిజిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

సభలో భారతీరెడ్డి ఉంటే ఆ పరిణామాలు వేరేలా ఉంటాయన్న అంచనా, పార్టీ వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఆమె పార్టీ అధ్యక్షురాలిగా బయటకొస్తే.. క్యాడర్‌లో కొంత ఉత్సాహం వచ్చే అవకాశం ఉందన్నది వారి అంచనాలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జగన్ పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ఆయన స్థానంలో భారతీరెడ్డిని పోటీ చేయించవచ్చని పులివెందుల వర్గాలు సైతం సూచనప్రాయంగా చెబుతున్నాయి.

ఆ ప్రకారంగా.. కడప ఎంపీగా అవినాష్‌రెడ్డితో రాజీనామా చేయించి, ఆ స్థానం నుంచి జగన్ ఉప ఎన్నికలో పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. మరి అవినాష్‌రెడ్డి అందుకు అంగీకరిస్తారో లేదో చూడాలి.

## వైసీపీ కవ్వింపు చర్యలపై సంయమనం పాటించాలి

(మొదటిపేజీ తరువాయి..)

విషయంపై ఆయన పార్టీ నేతల ద్వారా సమాచారం తెప్పించుకున్నా రు. వైసీపీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాయ కులు సైతం అలెర్ట్‌గా ఉండి ఎటువంటి దాడులు, ప్రతి దాడులు జరగకుండా చూడాలని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను ఆదేశించారు. ఈ విషయంలో పార్టీ క్యాడర్ పూర్తి సంయమనంతో ఉండాలని పిలుపునిచ్చారు. వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా సంయమనం పాటించాలని కోరారు. పోలీసు అధికారులు సైతం శాంతి భద్రతలు అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సీఐడీ కార్యాలయంలో తెలుగుయువత సంబరాలు

### బాధితులతో కలిసి కేక్ కట్ చేసిన ప్రతినిధులు

### రాకను తెలుసుకుని ముందుగానే జారుకున్న అధికారులు

గుంటూరు: అధికార దురహంకారంతో నియంత జగన్ రెడ్డికి తాబేదార్లుగా వ్యవహరించిన అధికారులకు శంకరగిరి మాన్యాలు తథ్యమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ హెచ్చరించారు. గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో సీఐడీ బాధితులతో కలిసి కేక్ కోసి భారీగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కార్యాలయం వెలుపల ఉన్న అధికారులకు మిఠాయిలు పంచారు. తెలుగుయువత నేతలు వస్తున్నారని సమాచారాన్ని తెలుసుకుని ముందుగానే కొందరు అధికారులు బయటకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీఐడీ కేసు బాధితులు చేరెడ్డి జనార్దన్, షేక్ ఫిరోజ్, మంచోడు మణి, కరణం ప్రభాకర్, అభిరామ్‌లతో పాటు టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలివేటి కృష్ణ, పశ్చిమ అధక్షుడు తల్లం శేఖర్, తెలుగు యువత నాయకులు చెరుకుపల్లి నాగరాజు, గుత్తికొండ కిరణ్ యాదవ్, మన్నెం శ్రీనివాసరావు, ఈదర త్రినాథ్, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కురంగి అనిల్, కొమ్మినేని కోటేశ్వరరావు, శ్రీపతి రాంబాబు, చిక్కాల శివ, బుల్లా కుమార్ బాబు, శేషాద్రి సాంబశివరావు, శొంఠినేని అనిల్, క్షత్రి పూర్ణ సింగ్, చిరుమామిళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తె

(మొదటిపేజీ తరువాయి..)

ఒక రోజు ముందే గురువారం చేపలు పెద్ద ఎత్తున దిగుమతి అయ్యాయి. సాధారణ రోజుల్లో మార్కెట్ లో 15 టన్నుల నుంచి 20 టన్నుల చేపల విక్రయాలు జరుగుతాయి.

మృగశిర కార్తె సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50 టన్నుల నుంచి 70 టన్నుల చేపలు దిగుమతి అవుతాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. రాష్ట్రంలో చేపల ఉత్పత్తి అధికం కావడంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, చేవెళ్ల జిల్లాలతో పాటు ఏపీ లోని కైకలూరు, తెనాలి, ఆకువీడు ప్రాంతాల నుంచి చేపలను దిగుమతి చేసుకున్నట్లు ముషీరాబాద్ వ్యాపారి పూస గోరక్‌నాథ్ తెలిపారు.

## సీఎంఓ అధికారులపై బదిలీ వేటు

(మొదటిపేజీ తరువాయి..)

రాజు అత్యుత్సాహం ప్రదర్శించారన్న విమర్శలున్నాయి.

ఇక సీఐడీ చీఫ్ సంజయ్, విజిలెన్స్ ఐజీ కొల్లి రఘురామిరెడ్డి, మైనింగ్ ఎండి వెంకటరెడ్డి, ఫైబర్‌నెట్ ఎండి మధుసూదన్‌రెడ్డిపై వేటు వేసింది. వీరిని జీఏడీ లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. వీరి బాధ్యతలను పరిశ్రమల శాఖ కార్యదర్శి యవరాజ్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆంధ్రప్రదేశ్ కొత్త సీఎస్‌గా నీరభ్ కుమార్

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్న కె.ఎస్.జవహర్‌రెడ్డి సెల వుపై వెళ్లగా కొత్త సీఎస్ నియామకం జరిగింది. బుధవారం ఉదయం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును నీరభ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు. ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయ నున్న విషయం తెలిసిందే.

కొత్త ప్రభుత్వం ఏర్పాటు ముందు కీలక మార్పులు జరుగుతున్నాయి. సీఎంవోలో కొత్త టీమ్‌పై కసరత్తు కొనసాగుతోంది. సీఎం ముఖ్యకార్యదర్శిగా ముద్దాడ రవిచంద్రకు అవకాశం దక్కనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఆయన ఆర్థికశాఖలో పనిచేశారు. సాయిప్రసాద్‌ను కూడా సీఎంవో లోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. ప్రమాణస్వీకారానికి ముందే నియామకాలు పూర్తి కానున్నాయి.

3

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 08, జూన్ 2024

# కూటమి గెలుపునకు దోహదపడ్డ హామీలు

(పులగం సురేష్)

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీలతో కూడిన కూటమి అధికారంలోకి వచ్చింది. అయితే సాదాసీదాగా రాజ్యాధికారాన్ని కైవసం చేసుకోలేదు. 151 సీట్లు సాధించిన వైఎస్ఆర్సీపీని మట్టికరిపించేలా అంతకు మించిన ఫలితాలతో విజయదుందుభి మోగించింది.

మొత్తం 175 అసెంబ్లీ సీట్లకు గానూ 164 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఎంపీల విషయానికొస్తే మొత్తం 25 పార్లమెంట్ స్థానాలకు గానూ 21 స్థానాలను కైవసం చేసుకుంది. ఈసారి చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా జూన్ 12న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

కొందరు పార్టీ నేతలు. అయితే ఈ కూటమి విజయం సాధించడంలో కీలక పాత్ర మేనిఫెస్టోదే అని అంటున్నారు కొందరు రాజకీయ పండితులు. వైఎస్ఆర్సీపీకి మించిన హామీలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిని సమానంగా పరుగులు పెట్టిస్తామన్న చంద్రబాబు మాటలకు ప్రజలు ముగ్ధులైనట్లు తెలుస్తోంది.

అందులో ముఖ్యంగా సూపర్ సిక్స్ పేరుతో తీసుకొచ్చిన పథకాలు ప్రజల్లోకి బాగా దూసుకెళ్లాయి. వీటితో పాటు మరి కొన్ని కీలకమైన హామీలు అన్ని వర్గాలను ఆకర్షించాయన్నది కొందరి వాదన. అయితే ఆ టీడీపీ, జనసేన మేనిఫెస్టోలోని కొన్ని ముఖ్యమైన హామీలను ఇప్పుడు పరిశీలిద్దాం.

### ఉమ్మడి ప్రభుత్వం చెప్పిన ముఖ్య హామీలు..

మెగా డీఎస్సీపై తొలి సంతకం అని నిరుద్యోగులకు మేలు జరిగేలా వాగ్దానం చేశారు. అలాగే వృద్దాప్య పెన్షన్ నెలకు రూ. 3నుంచి 4వేలకు పెంచుతూ హామీ ఇచ్చారు. అది కూడా ఈ ఏప్రిల్ నుంచే అమలవుతుందని చెప్పారు చంద్రబాబు.

అంటే ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి ఇప్పటికే వృద్దాప్య పెన్షన్ రూ. 3 వేలు ప్రకారం అవ్వాతాతలు తీసుకున్నారు. మిగిలిన రూ.1000 బకాయిలను మూడు నెలలకు రూ. 3వేలు కలిపి జూలై నెల కొత్త పెన్షన్‌తో మొత్తం రూ. 7వేలు అందిస్తామన్నారు.

ఇంతేకాకుండా దివ్యాంగుల పెన్షన్ ను రూ. 6వేలకు పెంచారు చంద్రబాబు. దీంతో లబ్ధిదారులకు మరింత ఎక్కువ ప్రయోజనం చేకూరనుంది. వీటితో పాటు మరికొన్ని వర్గాలకు మేలు చేసేలా సరికొత్త హామీలు ఎన్నికల ప్రచారంలో తెరపైకి తీసుకొచ్చారు.

### కొన్ని కీలక పథకాలు ఇవే..

- సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను సిబ్బంది కొనసాగింపు.



- వాలంటీర్లకు గౌరవవేతనం రూ. 10వేలకు పెంపు.
- 18ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1500/-
- ఆర్టీసీ బస్సుల్లో ప్రతి మహిళలకు ఉచిత ప్రయాణం.
- బీసీలకు 50ఏళ్లకే పెన్షన్.
- యువతకు 20లక్షల ఉద్యోగాలు.
- నిరుద్యోగులకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి.
- తల్లి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ఏడాదికి ఒక్కో బిడ్డకు రూ. 15వేలు.
- ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు.
- ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20వేలు పెట్టుబడి సాయం.
- ఉచిత ఇసుక.
- పేదలకు ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లలో రూ. 5కే భోజనం.
- భూహక్కు చట్టం రద్దు. (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్).
- పెళ్లి కానుక కింద రూ. 1లక్ష ఆర్థిక సాయం.
- ప్రతి పేదవాడికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం.
- నాణ్యమైన మెటీరియల్ తో మంచి ఇంటి నిర్మాణం.
- విదేశీ విద్యకు తోడ్పాటు.
- పండుగ కానుకలు మళ్లీ వస్తాయి.
- కరెంటు చార్జీలు పెరగవు.
- ప్రతి ఇంటికి ఉచిత కొళాయి కనెక్షన్ తో స్వచ్ఛమైన తాగునీరు.
- బీసీ రక్షణ చట్టం.
- పూర్ టు రిచ్ పేరుతో పేదవారిని సుసంపన్నులను చేయడం.
- చేనేత మగ్గాలు లేకుంటే 200 యూనిట్లు, మగ్గం ఉంటే 500 యూనిట్లు కరెంటు ఉచితం.
- వీటితో పాటు ప్రత్యేక హోదా, పోలవరం, రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆహ్వానం, కంపెనీలు ఏర్పాటు, అమరావతి రాజధాని, వైజాగ్ ఆర్థిక రాజధాని ఇలా మొదలైనవి ఉన్నాయి.

# కాంగ్రెస్ పరువు కాపాడిన కడప, అరకు

- **50 వేల ఓట్లు కూడా తెచ్చుకోలేని కొప్పుల రాజు, శీలం, గిడుగు, పల్లంరాజు**

(అన్వేష్)

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏపీలో కాస్తంత మెరుస్తుందని భావించిన కాంగ్రెస్‌వాదుల ఆశలు ఆవిరయ్యాయి. కడపలో షర్మిల, అరకులో అప్పల నరస మాత్రమే పరువు కాపాడారు. ఢిల్లీలో అధిష్టానం వద్ద పెద్ద పేరున్న కేంద్ర మాజీ మంత్రులు కనీసం 50 వేల ఓట్లు కూడా సాధించలేకపోయారంటే, వారికి ఏ స్థాయిలో పలుకుబడి ఉందో ఫలితాలు స్పష్టం చేశాయి. రాహుల్‌గాంధీ సలహాదారు కొప్పుల రాజు కూడా నెల్లూరులో 54 వేల ఓట్లు మాత్రమే తెచ్చుకోగలిగారు. కడపలో షర్మిలకు 1,41,039 ఓట్లు, అరకులో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన సీపీఐ అభ్యర్థి పి.అప్పలనరసకు 1,23,219 ఓట్లు వచ్చాయి. ఇక మిగిలిన వారికి 50 వేల ఓట్లు కూడా రాకపోవడం ఆశ్చర్యం. అయితే మొత్తం పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టడం వరకూ కాంగ్రెస్ విజయం సాధించింది.







### 2024 సార్వత్రిక ఎన్నికలలో ఏపీలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు.


| | | | | |
|---|---|---|---|---|
| 1)కడప | - | YS షర్మిలా రెడ్డి, | - | 1,41,039 |
| 2)అరకు | - | Pఅప్పలనరస (CPM) | - | 1,23,129 |
| 3)కర్నూలు | - | రాంపుల్లయ్య యాదవ్ | - | 70373 |
| 4)తిరుపతి | - | చింతా మోహన్ | - | 65523 |
| 5)నంద్యాల | - | లక్ష్మీనరసింహ యాదవ్ | - | 56204 |
| 6) హిందూపురం | - | సమద్ షహీన్ | - | 55059 |
| 7)నెల్లూరు | - | కొప్పుల రాజు | - | 54844 |
| 8)రాజంపేట | - | ఎస్.బాసీద్ | - | 53300 |
| 9)బాపట్ల | - | జె.డి.శీలం | - | 43259 |
| 10)అనంతపురం | - | మల్లికార్జున | - | 43217 |
| 11)నరసాపురం | - | కె.బి.ఆర్.నాయుడు | - | 35213 |
| 12)రాజమండ్రి | - | గిడుగు రుద్రరాజు | - | 32508 |
| 13)మచిలీపట్నం | - | గొల్లు క్రిష్ణ. | - | 31825 |
| 14)విశాఖపట్నం | - | సత్యారెడ్డి | - | 30267 |
| 15) చిత్తూరు | - | ఎం.జగపతి | - | 30150 |
| 16)అనకాపల్లి | - | వి. వెంకటేష్ | - | 25651 |
| 17)ఒంగోలు | - | సుధాకర్ రెడ్డి | - | 25430 |
| 18)విజయవాడ | - | వి.భార్గవ్ | - | 24106 |
| 19)కాకినాడ | - | పల్లంరాజు | - | 21109 |
| 20)ఏలూరు | - | కె.లావణ్య | - | 20826 |
| 21)నరసరావుపేట | - | అలెగ్జాండర్ సుధ | - | 18046 |
| 22)అమలాపురం | - | జంగా గౌతమ్ | - | 15082 |
| 23)విజయనగరం | - | బొబ్బిలి శ్రీను | - | 10623 |
| 24)గుంటూరు | - | అజయ్ కుమార్(CPI) | - | 8637 |
| 25)శ్రీకాకుళం | - | పరమేశ్వరరావు | - | 7172 |

# నూతన శాసన సభ్యుల జాబితాను గవర్నర్‌కు అందచేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మహానాడు:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవో లు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్




రవీంధర్ కుమార్ తదితరులు గురువారం రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ ను కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులుగా జాబితాను అందజేశారు.



### ఫోన్ ట్యాపింగ్ కేసులో

## రాధాకిషన్‌కు బెయిల్

**హైదరాబాద్, మహానాడు:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేసింది. తన తల్లి పెద్ద ఖర్మ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈ నెల 10 నుంచి 14 వరకు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. కాగా BRS హయాంలో టాస్క్ ఫోర్స్ మాజీ DCP ప్రభాకర్ అధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యాపారవేత్తలు, హవాలా వ్యాపారం చేసే వ్యక్తుల నుంచి రూ. కోట్లు కొల్లగొట్టడంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

**చంద్రబాబు ప్రమాణస్వీకార ఏర్పాట్ల పరిశీలన**

**విజయవాడ: ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయడానికి గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద స్థలాన్ని ఎంపిక చేశారు. ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజారపు అచ్చంనాయుడు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ సభా స్థలంలో ఏర్పాట్లను పరిశీలించారు.**




# బాధ్యతగా అభివృద్ధిపై దృష్టిసారిద్దాం..

### కార్యకర్తలు సంయమనం పాటించాలి

### ఎవరిపై దాడులకు పాల్పడవద్దు

### గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**గురజాల:** ఐదేళ్ల అరాచక పాలన తర్వాత కూటమి శ్రేణులు సంతోషంగా ఉన్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. అవమానాలను భరించి, తప్పుడు కేసులను ఎదుర్కొని కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఇప్పుడు మనం అధికారంలోకి వచ్చాం. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా తీసుకుని కలిసికట్టుగా అభివృద్ధి వైపు గురజాల నియోజవర్గాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎవరూ దాడులకు పాల్పడరాదని, ఇతరుల వ్యాపారాల్లో జోక్యం చేసుకోవద్దని కోరారు. తప్పు చేసిన వారికి చట్టపరంగా, న్యాయపరంగా ఇబ్బందులు తప్పవు. అవన్నీ కూడా చట్టపరంగా చర్యలు తీసుకుందాం. వ్యక్తిగతంగా దాడులకు పాల్పడవద్దని సూచించా రు. మీకు ఎవ్వరి నుంచైనా ఇబ్బందులు ఉంటే దయచేసి నా నెంబర్ మీకు ఇస్తున్నాను. ఫోన్ చేసి చెప్పండి. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తర్వాత నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే. తప్పకుండా ఎవరు ఏ అవసరం ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి సంప్రదించవచ్చన్నారు.

# ముద్దాడ రవిచంద్ర.. జగన్ భజనపరుడు

- **ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ పేరు మార్చింది ఆయనే**
- **అలాంటి ఐఏఎస్-ఐపిఎస్‌లకు కీలక బాధ్యతలు వద్దు**

ఐఏఎస్ ముద్దాడ రవిచంద్రకు సీఎంఓలో కీలక బాధ్యత అప్పగించడంపై సీఎం చంద్రబాబునాయుడుతో కలసి ఎస్వీ యూనివర్శిటీలో చదివిన సామాజిక ఉద్యమకారుడు, వామపక్ష నేత టి.లక్ష్మీనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ముద్దాడ మాజీ సీఎం జగన్ భక్తుడని, తెలుగు వారి హృదయాలను గాయపరిచిన ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ పేరు మార్చింది ఆయనేనని గుర్తు చేశారు. ఆ మేరకు లక్ష్మీనారాయణ, సీఎం చంద్రబాబు నాయుడుకు ఒక లేఖ రాశారు. లేఖ పూర్తిపాఠం ఇదీ..

కాబోయే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి బహిరంగ లేఖ

నమస్తే! మీరు మరొకసారి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించబోతున్న శుభ సందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఐదేళ్ళుగా రాజ్యాంగం - చట్టాల పట్ల లెక్కలేనితనంతో వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసం - విద్వేషం - ప్రజల మధ్య విభజన - విచ్ఛిన్నకర విధానాలతో అప్రజాస్వామిక - అరాచక - అడ్డగోలు - దుష్టపాలన సాగించింది. పరిణతి చెందిన ప్రజలు ఓటు ఆయుధాన్ని విజ్ఞతతో, సమర్థవంతంగా ఎక్కుపెట్టి, దుష్టపరిపాలనకు సమాధికట్టారు.

మీ నేతృత్వంలో ఏర్పడే ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన, సుపరిపాలన అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కొండంత ఆశతో 175 శాసన సభా స్థానాల్లో 164 మీ కూటమి అభ్యర్థులను భారీ ఆధిక్యతతో గెలిపించి, ఘనవిజయం చేకూర్చారు.

ఈ రోజు ఈనాడు దినపత్రికలో రెండు, మూడు ముఖ్యమైన వార్తలు చదివాను.

(i) ఇకపై మారిన చంద్రబాబును చూస్తారు.

(ii) సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రవిచంద్ర.

"ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎంఓ ఏర్పాటుపై కసరత్తు మొదలైంది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర సీఎంఓ బాధ్యతలు చూడనున్నారు. ఆయనను ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. రెండు రోజుల్లో మరో ఇద్దరు, ముగ్గురు అధికారులనూ నియమించే అవకాశం ఉంది".

(iii) కాబోయే ముఖ్యమంత్రిని సీనియర్ ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కలుస్తున్నారన్న వార్త. గత ప్రభుత్వ దుష్టపాలనలో భాగస్వాములైన అధికారులను కలవడానికి విముఖత వ్యక్తం చేసినట్లు కూడా మరొక వార్త చదివాను.

ఈ బహిరంగ లేఖ వ్రాయడానికి అవి నన్ను పురికొల్పాయి. ఒక సామాజిక ఉద్యమకారుడిగా గత ప్రభుత్వ దుష్టపాలనపై బలంగా గళమెత్తిన వారిలో నేను ఒకడినని మిత్రులు భావిస్తుంటారు. నేను మిమ్మల్ని చాలా అరుదుగా కలుసుకొన్నా, నన్ను గుర్తుపట్టేంత పరిచయమూ మీతో ఉంది. తిరుపతి విద్యార్థిగా 1977లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్)లో పనిచేస్తున్నప్పుడు మీతో పరిచయం మొగ్గతొడిగింది. ఆంధ్రపదేశ్ భవిష్యత్తుపై తీవ్ర మనోవేదనకు గురైన రాష్ట్ర ప్రజల్లో ఒకడిగా నేనూ మీ ప్రభుత్వం నుండి సుపరిపాలనను కోరుకుంటున్నాను. అందుకే, దాదాపు ఐదు దశాబ్దాలుగా ఉన్న పరిచయంతో ఈ బహిరంగ లేఖ వ్రాస్తున్నాను.

"ప్రక్షాళన ఎలా? రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ఎలా పరుగులు పెట్టించాలి?" అన్న శీర్షికతో ఈటీవీ 5వ తేదీన ప్రతిధ్వని చర్చను చేపట్టి, నన్ను ఆహ్వానించింది. నాకున్న అనుభవాలు, చైతన్యం, పరిజ్ఞానంతో నా అభిప్రాయాలను పంచుకున్నాను. ఆ పూర్వారంగంలో ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

అసలు విషయానికి వస్తే, ప్రభుత్వ పాలనా వ్యవస్థలో సిఎంఓ అత్యంత కీలకమైన యంత్రాంగంగా ఉంటున్నది. తాజాగా కొందరు వైఎస్సార్సీపీ నాయకులు సిఎంఓలో పెత్తనం సాగించిన ధనుంజయరెడ్డిపై విమర్శలు చేయడం గమనార్హం. ముద్దాడ రవిచంద్ర చట్టానికి బద్ధుడై నిబద్ధతతో బాధ్యతలు



నిర్వహించే సమర్థుడైన ఐఏఎస్ అధికారి కాదన్న అభిప్రాయాన్ని స్వానుభవంతో చెబుతున్నాను. ఆయన్ను ఏనాడూ కలవలేదు. ఆయన వ్యక్తిగా మంచి వారే కావచ్చు!

రాష్ట్రంలో వైద్య విద్యా రంగం గడచిన ఐదేళ్ళలో అడ్డగోలు నిర్ణయాలతో, అక్రమ జీవోల జారీతో, అవినీతితో భ్రష్టుపట్టిపోయింది. అధ్యాపకుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, వేతన సవరణ విధానంలో మార్పులు, పదహారు కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు, డా. యన్.టి.ఆర్. వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పేరు మార్పు, గత వైస్ - ఛాన్సలర్ జగన్మోహన్ రెడ్డికి భజనపరుడుగా వ్యవహరించడం, యూనివర్శిటీ మూలనిధి రు.450 కోట్లను ప్రభుత్వం లాగేసుకోవడం, వగైరా వగైరా ఆ వ్యవస్థనే అప్రతిష్ట పాలు చేశాయి. వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా ముద్దాడ రవిచంద్రగారు పని చేశారు. కృష్ణబాబుగారు ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతున్నారు. సత్వరం వైద్య విద్యా రంగాన్ని ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాల్సి ఉంది.

ఆంధ్రప్రదేశ్ పున్వ్యవస్థీకరణ చట్టానికి వ్యతిరేకంగా ముద్దాడ రవిచంద్రగారు వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్నప్పుడు ఒక ప్రత్యేక జీవో విడుదల చేసి, నా జీవిత భాగస్వామికి ప్రొఫెసర్‌గా న్యాయబద్ధంగా రావలసిన ప్రమోషన్ కు ఎసరు పెట్టారు. అది తప్పని ఆయన దృష్టికి తీసుకెళ్లాను. తప్పని ఆయనకు తెలుసు. కానీ, జీవోను ఉపసంహరించుకోలేదు. ఆయనతో ఫోన్ లో మాట్లాడినప్పుడు, నా వ్రాతపూర్వక విజ్ఞప్తులపై స్పందించినప్పుడు ఆయనలో నిస్సహాయత గమనించాను. ఫలితం లేకపోవడంతో న్యాయ సాధనలో భాగంగా ఆ సమస్యపైన హైకోర్టులో ఒకదాని తర్వాత ఒకటి చొప్పున మూడు రిట్ పిటిషన్స్ దాఖలు చేశాం.

ఏడాదిన్నర పాటు న్యాయ పోరాటం చేశాం. మూడు రిట్ పిటిషన్స్‌లోను హైకోర్టు అనుకూలమైన తీర్పులు ఇచ్చింది. అయినా, పదోన్నతి కల్పిస్తూ జీవో విడుదల చేయడంలో కూడా ఆ శాఖ ఉన్నతాధికారులు అలసత్వం ప్రదర్శించారు. మంత్రి దగ్గర ఫైల్ ఉందంటూ జాప్యం చేశారు. ఎట్టకేలకు విధిలేని పరిస్థితుల్లో జీవో జారీ చేశారు. ఇదీ! నా స్వానుభవం.

జగన్మోహన్ రెడ్డి కనుసైగల పాలనలో చట్ట వ్యతిరేకంగా బాధ్యతలు నిర్వహించిన ఐఏఎస్, ఐపిఎస్ అధికారులనే అత్యంత కీలకమైన స్థానాల్లో నియమిస్తే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం సాధ్యమేనా! కాస్త, ఆలోచించండి.

సహృదయంతో ఈ బహిరంగ లేఖలోని అంశాలను తీసుకుంటారని ఆశిస్తూ...

అభివందనలతో

**- టి. లక్ష్మీనారాయణ**

**సామాజిక ఉద్యమకారుడు**

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 08, జూన్ 2024







# కోట్లాది మందిని కాపాడిన కేకే

- **వైకాపా కుటుంబాలను రోడ్లమీద పడకుండా కాపాడిన దేవుడు**

(ఏ.బాబు)

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు, వైకాపా గెలుస్తోంది అని ఎగ్జిట్ ఫలితాలు చెప్పిన ఆరా మస్తాన్.. సొంత ఊర్లో టిడిపికి 637 ఓట్లు, వైసీపీకి 313 ఓట్లు పడ్డాయి. చిలకలూరిపేట మద్దిరాల ఆయన ఇంటి ఎదురుగా తెలుగు యువత వారు కేకే సర్వే ఎగ్జిట్ ఫలితాలను వెల్లడించిన కిరణ్ కొండేటికి కంగ్రాట్స్ చెబుతూ ఫ్లెక్సీ పెట్టారు.




ఆరా మస్తాన్ సర్వేలో ఏమొచ్చిందో ఏమో గానీ, ఆయన వైకాపా పార్టీలో గతంలో పనిచేశాడు కాబట్టి, అమ్ముడుపోయాడో ఏమో గానీ, ఈనెల ఒకటో తేదీ ఎగ్జిట్ పోల్ ఫలితాలు చెప్పాడు. దానిని చూసి వేలాదిమంది బెట్టింగ్ వ్యసనం వున్న వైకాపా అభి మానులు పందేలు కాశారు. తాహతుకు మించి పెడుతుంటారు. ఇది వేల కోట్ల యవ్వారం.

అంతకు ముందే, చాలా మంది వైకాపా అభిమానులు, స్వయంగా జగన్ గత ఎన్నికల్లో గెలిచిన 151 కంటే ఎక్కువగా.. వైనాట్ 175 లెక్కన కూడా గెలుస్తున్నామని.. ఐప్యాక్‌తో జరిగిన మీటింగులో నమ్మకంగా కోసిన కోతలు నమ్మి బెట్టింగుల్లో లక్షలు & కోట్లు కాశారు.

జగన్‌తో పాటు ఆరామస్తాన్ కలిసి మోసం చేశాడో ఏమో.. కౌంటింగ్ ఏజెంట్ల కోసం, సజ్జల రామకృష్ణా రెడ్డి కూడా మరింత నమ్మకంగా, దుర్మార్గంగా మోసగిస్తూ.. వైకాపా శ్రేణులు సిద్ధం కండి అని పిలుపునిచ్చారు.

ఇక జగన్ బాబాయి వైవీ సుబ్బారెడ్డి 9వ తేదీ పొద్దున విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం ఏర్పాట్లు చేస్తున్నాం అంటూ వర్జ్యం వున్న ముహూర్తం ప్రకటించాడు.

తప్పుడు సజ్జల కొడుకు పిల్ల సజ్జల సోషల్ మీడియాలో, వైకాపా శ్రేణులు రూములు బుక్ చేయడంతో, విశాఖపట్నంలో రూములు దొరకడంలేదు, బస్సు టికెట్లు, విమానాల టికెట్లు దొరకడం లేదు, ప్రమాణస్వీకారంలో వంటల మెనూ అంటూ చికెన్ పొంగల్ కూడా వుంటుంది అంటూ.. వైకాపా సోషల్ మీడియాలో హోరెత్తించారు.

అది నమ్మి ఎన్ని వేల కుటుంబాలు బెట్టింగులు కట్టి నాశనం అయినా.. తమ ఇగో కోసం, కౌంటింగ్ ఏజెంట్లను రప్పించడం కోసం తప్పుడు ప్రచారం చేసి వైకాపా అభిమానులను నమ్మించారు.

సరిగ్గా ఆరా మస్తాన్ సర్వే ఫలితాల సమయంలో, కేకే సర్వే టిడిపి కూటమి సునామీలా గెలుస్తోంది అనే సర్వే ఫలితాలు ప్రకటించాడు. అలాగే జాతీయ మీడియా కూడా ప్రకటించింది. కానీ పదుల సంఖ్యలో ఊరూపేరు లేని సర్వేలు సాక్షిలో, వైకాపా సోషల్మీడియాలో ఎగ్జిట్ ఫలితాల పేరుతో పదే పదే ఫేక్ ఫలితాలు ప్రచురించి, ప్రచారం చేశారు.

కేకే సర్వేలో మాత్రం కాన్ఫిడెంట్‌గా.. తమ సర్వే విధానాన్ని, దాని శాస్త్రీయతను, తీసుకొన్న శాంపిల్ డాటా, డాటా సెట్స్ తో చక్కగా వివరిస్తూ.. బల్లగుద్ది చెప్పాడు. అది కూడా పరిగణలోకి తీసుకొని నమ్మిన వైకాపా అభిమానులు, బెట్టింగులు పెట్టకుండా.. రోడ్డున పడలేదు. మిగిలిన వందలాది కుటుంబాలు రోడ్లమీద పడ్డాయి. ఒక గ్రామంలో 5 కోట్ల రూపాయల బెట్టింగులు జరి గింది అంట. చాలామంది వెనకబడిన అట్టడుగు కుటుంబాలు, జీవితం అంతా సంపాయించినా తీర్చలేనంత పెట్టి నాశనం అయ్యారట. ఎన్నికల ఫలితాల తరువాత చాలామంది ఆత్మహత్యలకు కారణం ఈ బెట్టింగులే అని చెబుతున్నారు.

ఒక రకంగా ఈ కేకే ఎంతోమందిని కాపాడాడు. లేదంటే వేలాది కుటుంబాలు వైకాపా & ఆరాను నమ్మి ఆరిపోయేవి. వైకాపా అభిమానులు పెట్టాల్సిన ఫ్లెక్సీని, తెలుగు యువత పెట్టడం అభినందనీయం.

# అన్నీ తెలుసనుకుంటే.. మన ఖర్మం!



యుద్ధం ముగిసింది ..అర్జునుడు హుందాగా కూర్చోగా రథం నగరానికి వచ్చింది...

కృష్ణుడు అర్జునుడిని ఓరకంట చూస్తూ " దిగు పార్థా" అన్నాడు.

పార్థుడు మొహం చిట్లించాడు ..చికాకుపడ్డాడు..

ఆనవాయితి ప్రకారం ముందుగా సారథి దిగి రథం యొక్క తలుపు తీసాక వీరుడు దిగుతాడు........

దానికి విరుద్ధంగా ముందు సారథి దిగకుండా తనను దిగమనడంతో అర్జునుడి అహం అడ్డు అయింది...

ఐనా ఆ మహనుభావుడిని ఏమీ అనలేక... అర్జునుడు రథం దిగుతాడు.

అర్జునుడు దిగి కొంతదూరం పోయాక అప్పుడు దిగాడు కృష్ణుడు ..

మరునిముషంలోనే రథం భగ్గున మండి బూడిద అయింది...

అదిరిపడ్డాడు అర్జునుడు...

యుద్ధం లో ఎన్నో దివ్యాస్త్రాలు ప్రయోగించబడినవి ,వాటిని తన శక్తి ద్వారా అదిమిపట్టి ఉంచాడు కృష్ణుడు. ఆయన దిగగానే శక్తి విడుదలై రథం మండిపోయింది... అదే ముందు కృష్ణుడు రథం దిగి ఉంటే.....?

అలానే కొన్ని నిజాలు చేదుగా ఉంటాయి.

తప్పదు...

చెప్పడం ధర్మం...నాకు అన్నీ తెలుసనుకుంటే మన ఖర్మం....

" ఓం నమో భగవతే వాసుదేవాయ"

- వరప్రసాద్

# రాష్ట్రాన్ని నాశనం చేసినోళ్లు గవర్నర్‌ను కలవడమా?

- **రెడ్లకు ఉన్న పేరును రోత పుట్టించిన జగన్మోహన్ రెడ్డి**
- **దాడులను ప్రోత్సహించడం టీడీపీ చరిత్రలోనే లేదు**
- **మా దృష్టంతా వైసీపీ పాలనలో సర్వనాశనమైపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంపైనే**
- **మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**విజయవాడ:** ఎన్నికల ఫలితాలు వచ్చాక జగన్మోహన్ రెడ్డి మాటల తీరు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది.రాష్ట్రం నాశనమైపోతోందంట, తెలుగుదేశం పార్టీ వాళ్లు దాడులు చేస్తున్నారంట..ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే జగన్మోహన్ రెడ్డి. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను విధ్వంసాలతో అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చేశారు.

కీలక శాఖలను మూత వేయడంతో పాటు వ్యవస్థలను సైతం నాశనం చేసేశారు. అంతా చేసి ఇప్పుడు మళ్లీ బీద ఏడుపులు ఏడుస్తుండటం విడ్డూరంగా ఉంది. వైనాట్ 175 అని జగన్మోహన్ రెడ్డి బీరాలు పలుకుతుంటే ప్రజలు మాత్రం వైనాట్ 164 అంటూ మా కూటమిని గెలిపించి ఆయనకు బుద్ధి చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు గవర్నర్ దగ్గరకు మేము వెళ్లాల్సిన సమయంలో వైసీపీ నేతలను పంపడం జగన్మోహన్ రెడ్డి రివర్స్ విధానంలో భాగమేమో.

మొన్నటి వరకు రాష్ట్రాన్ని సర్వనాశం చేసిన బ్యాచ్ గవర్నర్ ను కలవడమేంటి. కాపాడమని కోరడమేంటి?వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎందరో అమాయకులను నరికి నరికి ఉసురు తీసేశారు. మాస్క్ అడిగిన వైద్యుడు సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్..ఇలా మందిని బలితీసుకున్నారో...లెక్కేలేదు. ఎంత మంది ఆస్తులను నాశనం చేశారో..అంతే లేదు.

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన అరాచకాలు, దారుణాలు జగన్మోహన్ రెడ్డికి కనిపించలేదా? తెలుగుదేశం పార్టీ నాయకత్వం చరిత్రలో ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదు, ప్రోత్సహించదు కూడా. వైసీపీ పాలనలో ఆ నలుగురు రెడ్లు మంత్రులు, సలహాదారులుగా దోచుకుతినడమే పనిగా పెట్టుకుని రెడ్లకున్న గౌరవాన్ని పోగొట్టారు.

ఉండే రెడ్లు చాలక ఇప్పుడు పద్మనాభరెడ్డి అంటూ మరో పెద్దమనిషి వారికి తోడయ్యారు. ప్రజలు మమ్మల్ని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారు. వారి నమ్మకాలను నిలబెడుతూ జగన్మోహన్ రెడ్డి నాశనం చేసిన రాష్ట్రాన్ని ఎలా గాడిపెట్టాలో చూస్తున్నాం.

ఆర్థికంగా రాష్ట్రం కుదేలైపోయింది. నరేంద్ర మోదీ సహకారంతో దానిని ఎలా చక్కదిద్దాలో ఆలోచిస్తున్నాం. 151 సీట్లతో గెలిచిన రాజశేఖర్ రెడ్డి కుమారుడు, యువకుడైన జగన్మోహన్ రెడ్డి ఎంతోకొంత ప్రజలకు మంచి చేస్తాడనుకున్నాం. కానీ ఇంత రోత పుట్టించి, ఆ రెండు అక్షరాలను భ్రష్టు పట్టిస్తాడని ఊహించలేదు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మా తాతలు వారసత్వంగా ఇచ్చిన పొలాల పాసుపుస్తకాలపై ఆయన ఫొటోలేందో. మా భూముల్లో వాళ్ల పేరుతో హద్దు రాళ్లు ఏమిటో? అధికారం వస్తుంటుంది..పోతుంటుంది...కానీ రాష్ట్రాన్ని ఇంతగా భ్రష్టు పుట్టించిన రెడ్డి మరొకరు లేరు.











# లోకేష్‌తో ప్రముఖుల భేటీ

- **లోకేష్‌కు సినీ, రాజకీయనేతల అభినందన**

**అమరావతి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, బీజేపీ నేతలు, సినీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. భారీ మెజారిటీలతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను లోకేష్ అభినందించారు. సినీ నిర్మాత బండ్ల గణేష్, హీరో నిఖిల్, లోకేష్ ని కలిసి అభినందనలు తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఈ రోజు సుమారు 2 వేల మంది కార్యకర్తలను కలిసిన లోకేష్ అందరితో ఫోటోలు దిగారు.










జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 08, జూన్ 2024

## ఎవరు అసలు విశ్వగురువు?



విశ్వగురువుకు
విరిగె వెన్నెముక

ప్రాంతీయ గురువుల
ఊత కర్రలే శరణ్యమాయెఇక.

చరిత్ర ముందుకాళ్ళతో
ఎన్నడూ వెనుకకు
నడవదని తెలుసుకో
నాయక

జగత్ గురువులైన
చరిత్ర నిర్మాతలైనా..
ఎవరు..?
ఎవరు?
మరెవరు?

మరి.
ప్రజా సమూహాలు కాక! ?

**- సిహెచ్. సుధాకరరావు**
**సాహితీ స్రవంతి, నెల్లూరు.**

## హరిత తారామతి బారదారి రిసార్ట్స్ అధ్వానం

- నిర్వహణ లోపాలపై పర్యాటక మంత్రి జూపల్లి ఆగ్రహం
- ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశం
- భవిష్యత్‌లో గోల్కొండ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు వెల్లడి

హైదరాబాద్:
హరిత తారామతి బారదారి రిసార్ట్స్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రిసార్ట్స్ అంతా కలియదిరిగారు. హరిత హెూటల్ రూమ్స్, హరిత రెస్టారెంట్, పుష్పాంజలి ఆంఫి థియేటర్, ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్, టాయిలెట్స్‌ను పరిశీలించారు. రిసార్ట్స్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంట్రన్స్ దగ్గర గుంత లు పడ్డాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని, చెత్త చెదారాన్ని తొల గించాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పనులు వెంటనే పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఉద్యోగులు, సిబ్బంది ఎంత మంది ఉన్నారు? వేతనాలు సకాలంలో అందుతున్నాయా లేదా? అని ఆరా తీశారు. హరిత రిసార్ట్ నిర్వహ ణ, వసతుల కల్పనపై పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**నిర్వహణ లోపమే కారణం**

అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ తారామతి బారదారి ప్రైమ్ లొకేషన్‌లో విశాలమైన స్థలం ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి నిర్వహణ లోపమే ప్రధాన కారణమన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖలపై సమీక్షలు చేయలేకపోయాం. ఇప్పటినుంచి ప్రతి నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తాం. ప్రభుత్వ సంస్థలను కూడా ప్రైవేట్‌తో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.



ప్రభుత్వ ఆదాయం పెంచడంతో పాటు పర్యాటకులు, సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనపై దృష్టి పెడతామని వెల్లడిరచారు. మూడు, నాలుగు నెలల్లో కఠిన నిర్ణయాలు తీసుకుని వాటి రూపురేఖలను మారుస్తామని వివరిం చారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని, భవిష్యత్‌లో గోల్కొండ ఫెస్టివల్ నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ నాయుడు, జీఎం (ప్రాజెక్ట్స్) ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీల్లో 93 శాతం మంది కోటీశ్వరులే

- తొలి రెండు స్థానాల్లో తెలుగు వాళ్లే
- అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వెల్లడి



**ఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల్లో 93 శాతం మంది కోటీశ్వరులేనని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్' (ఏడీఆర్) తెలిపింది. గత ఎంపీల్లో 475 మంది మిలియనీర్లు ఉండగా ఈసారి 504కు పెరిగిందని వెల్లడించింది. ధనిక ఎంపీల్లో గుంటూరు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.5,705 కోట్లతో మొదటి స్థానంలో ఉన్నారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి రూ. 4,568 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారని తెలిపింది.

## అనిల్ కుటుంబానికి కొడాలి నాని ఆర్థిక సాయం



గుడివాడ,మహానాడు:
నియోజవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నాని ఓటమిని తట్టుకోలేక సైదేపూడి గ్రామానికి చెందిన పిట్ట అనిల్ అనే వాలంటీర్ ఆత్మహత్య చేసు కున్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకుని అనిల్ కుటుంబ సభ్యులను కొడాలి నాని పరామర్శించారు.

అంతేకాకుండా రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అండ గా ఉంటానని భరోసా ఇచ్చారు.

## పాఠశాలల్లో ఫీజుల 'మోత'

- 40 నుంచి 50 శాతం వరకు భారం
- కొన్నింటిలో 25 శాతం వరకు పెంపు
- నియంత్రణపై ప్రభుత్వ చర్యలు శూన్యం

హైదరాబాద్:
ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రు లకు ఏటేటా భారంగా మారుతున్నాయి. పలు ప్రైవేట్ పాఠశాలలు ముఖ్యంగా కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా రుసుములను పెంచుతు న్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు ఫీజులు పెంచేశాయి. కొన్ని కార్పొరేట్ పాఠశాలలు 40-50 శాతం వరకు భారం మోపుతున్నాయి. ఇప్పటికే చాలా పాఠశాలలు కొత్త రుసుముల వివరాలను తల్లిదండ్రులకు సమాచారం అందిస్తున్నారు. మరికొన్ని ఈ నెల 15వ తేదీ తర్వాత నిర్ణయించేందుకు సిద్ధమవుతున్నాయి.




ఈ నేపథ్యం లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరు తున్నారు.

## రాజధాని అమరావతిని అభివృద్ధి చేసి చూపిస్తాం

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రూపురేఖలు మారుస్తాం
- అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి

**విజయవాడ:** ఏపీ రాజధాని అమరావతిని అభివృద్ధి చేసి చూపిస్తామని, రోడ్లన్నీ అస్తవ్యస్తమై అధ్వానంగా మారిన రాష్ట్రాన్ని డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రూపురేఖ లు మారుస్తామని అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. గత పది సంవత్సరాలుగా దేశాన్ని మోదీ అభివృద్ధి దిశగా తీసుకెళ్లారు. అందుకే ప్రజలందరూ మోదీని మూడోసారి ఎన్నుకున్నారని తెలిపారు. ఏపీలో మాత్రం జగన్ పాలనతో వెనుకబడిరదని, అందుకే ప్రజలు కూటమికి మద్దతు తెలిపా రని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కల సాకారం అయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తాయని తెలిపారు. మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం సంతోషకరంగా ఉందని, అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.



బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీని సన్మానించిన అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి

## జూలై 1న దర్శిలో మెగా వైద్యశిబిరం

- డాక్టర్స్ డే రోజున ప్రజాసేవను ప్రారంభిస్తున్నా
- అందరి సహకారంతో దర్శిని అభివృద్ధి చేస్తా
- టీడీపీ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి

**దర్శి:** డాక్టర్స్ డే సందర్భంగా జూలై 1న దర్శిలో మెగా వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు దర్శి టీడీపీ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం..ఇచ్చిన హామీ ప్రకారం అందరి సహకారంతో దర్శిని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్శిలో తన నివాసం దగ్గర జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పా రు. దర్శి ఓటమిపై చంద్రబాబు అనేకమంది పార్టీ పెద్దలతో సమీక్షించారు..గత ఎన్నికల్లో దాదాపు 40 వేలకు పైగా మెజార్టీతో వైసీపీ గెలిచింది. తన ఎంపిక సరైనదిగా బాబు గుర్తించారు. ఓడినా ప్రజల హృదయాల్లో నిలిచారని పార్టీ పెద్దల వద్ద ప్రస్తావించటం ఆనందంగా ఉందన్నారు. తన గెలుపుకోసం కృషి చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దు.. మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. దర్శి అభివృద్ధికి మాట ఇచ్చాను.. మాట నిలబెట్టుకుంటాను. మీరు నన్ను ఒక బిడ్డగా, కుటుంబసభ్యురాలిగా ఆదరించారు.



మీ అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోనని తెలిపారు. నాకు ఒక ఫోన్ కాల్ చేసి మీ సమస్యలను తెలియజేస్తే ఆచరణ సాధ్యమైతే పరిష్కరించేం దుకు కృషి చేస్తానని చెప్పారు. ఓటమిపై మరోసారి సమీక్షించుకుందామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ మాదపాకుల శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీకి ముఖ్య నేత రాజీనామా

- పార్టీ ఓటమితో టీడీపీలో చేరేందుకు సిద్ధం
- జంపింగ్స్ బాటలో మరికొందరు నేతలు

**అమరావతి:** కూటమి ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన కొలువుదీరనున్న నేపథ్యంలో ఈలోపే వైసీపీ నుంచి జంపింగ్స్ స్టార్ట్ అయ్యాయి. వైసీపీ ముఖ్యనేత రావెల కిషోర్ బాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యం అవుతోందని ప్రకటించారు. దీంతో ఆయన టీడీపీలో చేరడం ఖాయమని స్పష్టమవు తోంది. ఆయన బ్యూరోక్రాట్ పదవి వదిలి 2014 అసెం బ్లీ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు హయాంలో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2019లో టీడీపీ ఓడిపోవడంతో వైసీపీలో చేరారు. తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏపీ వ్యవహారాలను కొద్ది రోజులు చూశారు. అంతలోనే మళ్లీ వైసీపీకి వచ్చేశారు. ఇటీవల జరిగిన ఎన్నిక ల్లో వైసీపీ దారుణంగా ఓడిపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు.

## సజ్జల, ఆయన తనయుడు భార్గవ్ పరార్

- ఫోన్ల స్విచ్ఛాఫ్‌తో హైకమాండ్ ఆరా
- వారి వల్లే ఓడామని జగన్ ముందు అభ్యర్థుల గగ్గోలు
- సోషల్ మీడియాలో బిల్లులు ఆగిపోయాయని ఆవేదన
- వెతికే పనిలో ఉన్న పార్టీ శ్రేణులు

**అమరావతి:** జగన్ ప్రభుత్వ ముఖ్య సలహాదారు, ముఖ్యమంత్రి కన్నా తానే ఎక్కువ అని ఫీల్ అయి నిర్ణయాలు తీసుకున్న సజ్జల రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న అతని తనయుడు సజ్జల భార్గవ్ ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. గత గురువారం జగన్‌మోహన్‌రెడ్డి జరిపిన సమావేశానికి వారు గైర్హాజరయ్యారు. ఫోన్లు స్విచాఫ్ వస్తుండడంతో పార్టీ హైకమాండ్ ఆరా తీసింది. రామకృష్ణారెడ్డి వల్లే ఓడిపోయామని సమావేశంలో జగన్ ముందు ఓడిన అభ్యర్థులు గగ్గోలు పెట్టారు. తమను ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కూడా ఇవ్వలేదని, గంటలు..గంటలు ఆఫీసుల్లో కూర్చోబెట్టి పంపించేవారని ..సజ్జల వల్లే తాము ఈ స్థితిలో ఉన్నామని జగన్ ముందు చెప్పి వాపోయారు. ఆయన చేసిన నిర్వాకం వల్ల సోషల్ మీడియాలో చెల్లించాల్సిన బిల్లులు కోట్ల రూపాయల్లో ఆగిపోయాయి. కొన్ని ఆర్థికపరమైన విషయాలు కూడా సజ్జలతో ముడిపడి ఉండటంతో అతనిని వెతికే పనిలో ఉన్నారు.



## హైకోర్టులో పిన్నెలికి తాత్కాలిక ఊరట

- మధ్యంత బెయిల్ గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు
- ఇరుపక్షాల న్యాయవాదుల అనుమతితో కోర్టు నిర్ణయం

**అమరావతి:** ఎన్నికల సందర్భంగా అరాచకాలు సృష్టించిన కేసుల్లో మాజీ ఎమ్మె ల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి తాత్కాలిక ఊరట లభించింది. ఆయనపై నమోద్కెన నాలుగు కేసుల్లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈ నెల 13 వరకు పొడిగించింది. గురువారం బెయిల్ పిటిషన్లపై వెకేషన్ బెంచ్ ప్రాథమిక విచారణ జరిపింది. అప్పటికే రాత్రి 10 దాటడం, పూర్థిస్థాయి వాదనలు వినేందుకు సమయం లేకపోవడంతో ఇరు పక్షాల న్యాయవాదుల సమ్మతితో కోర్టు విచారణను వాయిదా వేసింది.

ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ న్యాపతి విజయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల రోజు మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎంను బద్దలు కొట్టిన వ్యవహారంతో పాటు మరో రెండు హత్యా యత్నం కేసులు




పిన్నెల్లిపై నమోద్కెన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా పిన్నెల్లి తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి ప్రాథమిక వాదనలు వినిపించారు. టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు తరపున సీనియర్ న్యాయ వాది పోసాని వెంకటేశ్వర్లు, సీఐ నారాయణ స్వామి తరపు న్యాయవాది అశ్వనీ కుమార్ వాదనలు వినిపించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 08, జూన్ 2024




## ప్రజల్లో గెలిచా...మీ అభిమానం మరువను

- ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- దర్శి టీడీపీ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి

**దర్శి:** ఎన్నికలు ముగిశాక తొలిసారిగా దర్శికి వచ్చిన టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మికి ప్రజానీకం అపూర్వ స్వాగతం పలికారు. ఆమె నివాసం దగ్గర మధ్యాహ్నం నుంచే కోలాహలం నెలకొంది. తరలివచ్చిన ప్రజానీకం మాట్లాడుతూ మా బిడ్డగా ఆదరిస్తాం.. నియోజకవర్గంలోనే ఉండి చంద్రబాబు నాయకత్వంలో దర్శి అభివృద్ధికి పాటుపడండి...మేము ముందుండి నడిపిస్తామని లక్ష్మికి మాటిచ్చా రు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీరు ధ్కెర్యంగా ఉండాలని, మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మనం ప్రజల్లో గెలిచాం.. నియోజకవర్గంలో దాదాపు లక్ష మంది ఓట్లు వేసి ఆదరించారు. మీ అభిమానా న్ని మర్చిపోను. దర్శి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు ఆమెను కలిసేందుకు వచ్చారు.

## విద్యుత్ శాఖలో రూ.15 వేల కోట్ల దోపిడీ

- అస్మదీయ కంపెనీలు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్
- ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మీటర్లు, కండక్టర్లలో భారీ అవినీతి
- షిరిడిసాయి, రాఘవ, విక్రన్ సంస్థలకు అధిక ధరలకు లబ్ధి
- ఆర్‌డీఎస్ఎస్ పనుల్లోనూ రూ.3,500 కోట్ల జే ట్యాక్స్
- సీబీఐతో దర్యాప్తు చేయించి వాస్తవాలు బయటపెట్టాలి
- బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

**విజయవాడ:** రాష్ట్ర విద్యుత్ సంస్థలలో కొంతమంది అధికారులను అడ్డం పెట్టుకుని జగన్ ప్రభుత్వంలో వారి అస్మదీయ కంపెనీలు, కాంట్రాక్టర్లకు దోచి పెట్టడం జరిగిందని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ఆరోపిం చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రికల్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్ల సరఫరా కాంట్రాక్టు కు సంబంధించి దాదాపు రూ.15 వేల కోట్ల అవినీతి జరిగిందని వివరించారు. ఆర్డీఎస్ఎస్ స్కీమ్, జగనన్న కాలనీలలో విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన పేరిట దోపిడీ జరిగిందని వెల్లడిరచారు. ఇందులో కొంతమంది అధికారుల సహకారంతో అస్మదీయ కంపెనీలకు దోచిపెట్టారని ఆరోపించారు. రాష్ట్ర విద్యుత్ శాఖలోని ప్రభుత్వ సంస్థలు అక్రమంగా కాంట్రాక్టుల పేరుతో షిరిడిసాయి ఎలక్ట్రికల్స్, రాఘవ కనస్ట్రక్షన్స్, విక్రాన్ వంటి సంస్థలకు గత ఐదేళ్లు తాబేదా రులాగా వ్యవహరించాయని తెలిపారు. వాస్తవ అగ్రిమెంట్ ప్రకారం రాష్ట్ర విద్యు త్ సంస్థలు చెల్లించాల్సిన చెల్లింపులను పెంచి అధికంగా ఇచ్చారని వివరిం చారు.

### విద్యుత్ మీటర్లలో అవినీతి

విద్యుత్ మీటర్లకు సంబంధించి మెటీరియల్ సరఫరా సమయంలోనే 80 శాతం చెల్లింపులు చేయటం వెనక పెద్ద అవినీతి దాగుంది. సాధారణంగా మెటీరియల్ సరఫరా సమయంలో 50 శాతం, ఎరక్షన్ సమయంలో 40 శాతం, మొత్తం పని పూర్తయిన తర్వాత 10 శాతం చెల్లించే విధానం ఉండగా, మెటీరియల్ సరఫరా సమయంలోనే 80 శాతం చెల్లింపు వెనకాల మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. చెల్లింపులు గత ఏడాదిలోనే చేసినా ఇప్పటికీ ఈ మెటీరియల్ మొత్తం ఆయా కాంట్రాక్టులకు సంబంధించిన గోదాములలోనే ఉన్నాయన్నారు. అమరావతి కేబుల్ ఏ విధంగా తరలించారో వీటిని కూడా మళ్లించే ప్రమాదం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో రూ.12 వేల నుంచి రూ.15 వేల మధ్య విద్యుత్ మీటర్లను సరఫరా చేస్తుంటే ఇక్కడ మాత్రం దానికి రెండున్నర నుంచి మూడున్న ర రేట్లు అధిక ధరలను ప్రభుత్వం చెల్లించింది. రూ.1800 కోట్ల నుంచి రూ.2000 కోట్ల అవినీతి ఉందని సమాచారం. సంవత్సరం క్రితమే ఈ చెల్లింపులు చేశారనే సమాచారం ఉంది.

### అన్ని మెటీరియల్స్‌లో అధిక ధరలతో దోచుకున్నారు..

ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ తీగలు, కేబుల్స్, సిమెంటు పోల్స్ తదితర మెటీరియల్ ధరలలో కూడా దేశంలోనే అత్యధిక ధరలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి ప్రభుత్వ ధనాన్ని అస్మదీయ కంపెనీలకు దోచిపెట్టింది. రాబోయే మూడు సంవత్సరాలకు



సరిపడా మెటీరియల్‌కు ముందుగానే ఆర్డర్లు ఇచ్చి వాటికి చెల్లింపులు చేసిన వైనం విస్మయానికి గురి చేస్తుంది. ఇంత ముందుగా కొన్న ట్రాన్స్‌ఫార్మర్లు నిరుపయోగంగా దీర్ఘకాలం నిల్వ ఉంచినందున తుప్పు పట్టి పోయే ప్రమాదం ఉంది. వాటి గ్యారంటీ సమయం ఐదేళ్లు అయితే దాదాపు రెండేళ్లు వృధా అయిన పరిస్థితి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల బుషింగ్, బుషింగ్ రాడ్లు, ఆయిల్ కూడా చెడిపోయే ప్రమాదం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే దానికి ఆ సంస్థలకు చెల్లించిన ధరలే నిదర్శనం. ఉదాహరణకు 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలుకు సంబంధించి రాష్ట్రంలో రూ.2.69 లక్షలు అయితే తెలంగాణలో రూ.1.20 లక్షలు, అదే మహారాష్ట్ర అయితే రూ.1.08 లక్షలు మాత్రమే ఉంది. అల్యూమినియం కండక్టర్లు 100 స్క్వేర్ ఎంఎం ఒక కిలోమీటర్‌కు రాష్ట్రంలో రూ.1,46,800 ఉంటే తెలంగాణలో రూ.78 వేలు, మహారాష్ట్రలో రూ.67000 మాత్రమే ఉంది. 11 కేవీ వీసీబీ రాష్ట్రంలో రూ.6,23,000 ఉంటే తెలంగాణలో రూ.345,000, మహారాష్ట్రలో రూ.1,95, 000 మాత్రమే ఉంది. ఇలా పెద్దఎత్తున అస్మదీయ కాంట్రాక్టర్లకు దోచిపెట్టినట్టు లెక్కలతో సహా దొరికిపోయింది.

### జే ట్యాక్స్‌తో రూ.3,500 కోట్ల అవినీతి

అలాగే ఆర్‌డీఎస్ఎస్ ద్వారా సూచించిన రూ.11 వేల కోట్ల పనులలో 29 శాతం అధికంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. ఆర్‌డీఎస్ఎస్ సూచించిన కాం ట్రాక్టు ధరలకు సంబంధించి అధిక చెల్లింపులలో జే ట్యాక్స్‌తో దాదాపు రూ.3500 కోట్ల అవినీతి జరిగింది. ఈ మొత్తం విద్యుత్ కాంట్రాక్టర్లు అస్మదీయ కంపెనీల్కెన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, రాఘవ కనస్ట్రక్షన్స్, విక్రన్ వంటి సంస్థల కు జగన్మోహన్ రెడ్డి ఆయాచిత లబ్ధి చేకూర్చారు.

గత రెండు మూడురోజులుగా విద్యుత్ కాంట్రాక్టర్లకు సంబంధించి డివియేషన్లు, అధిక ధరలు చెల్లింపులు సంబంధించిన అనేక నిర్ణయాలు జరిగాయనే వార్తలు వస్తున్నాయి. రాబోయే ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను బహిర్గతపరచి ప్రభుత్వ ధనాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది.

## రాష్ట్రాన్ని పునర్నిర్మాణమే తొలి ప్రాధాన్యం

- ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతాయి
- టీడీపీ నేత కనకమేడల రవీంద్రకుమార్

**దిల్లీ:** రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతాయని టీడీపీ నేత కనక మేడల రవీంద్రకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని తేల్చి చెప్పారు. ఢల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఎన్డీఏ పక్షాల రెండో సమావేశం జరిగిందని, అనంతరం ఎంపీలతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రధానమంత్రిగా మోదీ ఈ నెల 9న ప్రమాణ స్వీకారం చేస్తారని వివరించారు. అంతకంటే ముందు ఎన్డీఏ నేతను ఎన్నుకుంటామని తెలిపారు. కేంద్రం ముందు మీరు ఎలాంటి డిమాండ్లు ఉంచుతారన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ దానికిప్పుడు సమయం కాదని పేర్కొన్నారు. తాము ఎన్డీఏ భాగస్వాములమని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి తీసుకోవాల్సినవి చాలానే ఉన్నాయని, అదంతా పద్ధతి ప్రకారం



జరుగుతుందని తెలిపారు.

గత ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, దానిని పునర్నిర్మించేందుకు తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లను కొనసాగిస్తామని ఈ విషయంలో ఎలాంటి సమస్యా లేదని తేల్చిచెప్పారు.

## ఓటమి తరువాత జగన్ ఆత్మస్తుతి పరనిందలా ఉంది

- తన ఓటమిని ఇతరులపై రుద్దుతున్నాడు
- జగన్ బటన్ నొక్కితే ఓటేయాలా?
- ఘోరాలు, నేరాలు జనం మరిచిపోలేదు
- ఇంకా ఊహాలోకాల్లోనే విహరిస్తున్నాడు
- ప్రజలు ఏకగ్రీవంగా మాకొద్దు అని ఓట్లు వేశారు
- ఘోరంగా ఓడిపోయినా పరనింద వేయడం సిగ్గుచేటు
- వైసీపీ ఘోర ఓటమికి జగన్ రెడ్డే కారణం
- ఏడుపు ముఖం పెట్టుకుని మాట్లాడితే దళితులు కరగరు
- వారిపై నేరాలు, అఘాయిత్యాలు దళిత బిడ్డలు మరిచిపోలేదు
- మాచర్లలో జరిగిన రావణకాష్టను జనం మరచిపోలేదు
- సిగ్గులేకుండా మళ్లీ గవర్నర్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు
- దాడులు మా పందా కాదు...దానికి చంద్రబాబు ఒప్పుకోరు
- జగన్ ఇకన్కెనా మొసలి కన్నీరు ఆపాలి
- సీబీఐ 11 చార్జిషీట్‌లలో ఒక్కరోజు కోర్టుకు హాజరుకాలేదు
- ఇక ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరుకావాలి
- దోషి అని రుజువు అయితే కటకటాల్లో వేయాలి

**మంగళగిరి:** ఓటమిని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి ఆత్మస్తుతి చేసుకోకుండా జనా లపై నిందలు వేస్తున్నాడని జగన్ రెడ్డిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తన ఓటమిని ఇతరులపై రుద్ద తున్నాడు. జగన్ బటన్ నొక్కితే ఓటేయాలా? జగన్ చేసిన ఘోరాలు నేరాలు జనం మరిచిపోలేదు. ఆయన ఇంకా ఊహాలోకాల్లోనే విహరిస్తున్నాడు. ప్రజలం దరూ ఏకగ్రీవంగా మాకొద్దు ఈ జగన్ అని ఓట్లు వేశారు. ఎన్నికల్లో ఇంత ఘోరంగా ఓడిపోయినా ఓటమిపై ఆత్మవిమర్శ చేసుకోకుండా పరనింద వేయ డం సిగ్గుచేటు. వైసీపీ ఘోర ఓటమికి జగన్ రెడ్డే కారణం.

### దళిత బిడ్డలపై హింసాకాండను మరువరు

ఏడుపు మొఖం పెట్టుకుని మాట్లాడితే దళితులు కరగరు. దళితులపై జరిగిన హింసాకాండను దళిత బిడ్డలు మరిచిపోలేదు. మాచర్లలో జరిగిన రావణకాష్టను జనం మరచిపోలేదు. సిగ్గులేకుండా మళ్లీ గవర్నర్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. మీరు స్థానిక ఎన్నికల్లో ఏ రకంగా వ్యవహరించారో అందరికి తెలుసు. మాచర్ల కు వెళ్లిన బుద్దా వెంకన్న, బోండా ఉమాలపై ఐరన్ రాడ్లతో దాడి చేసినప్పుడు అవి నేరాలు ఘోరాలు కాదా? మాచర్ల నియోజకవర్గంలోని ఆత్మకూరు గ్రామం లో వైసీపీ నేతల అరాచకాలకు భయపడి 250 ఎస్సీ కుటుంబాలు ఆ ఊరికి విడిచి వెళ్లిపోయారు. అప్పుడు మా అధినేత చంద్రబాబు వారిని వాళ్ల గ్రామం లోకి తీసుకెళ్లాలని చూస్తే చంద్రబాబును బయటకు రాకుండా గేటుకు తాళ్లుకట్టారు. అప్పుడే చంద్రబాబు చెప్పారు నా ఇంటి గేటుకు కట్టిన తాళ్లు మీ అధికారానికి ఉరితాళ్లుగా మారుతుందని అదే నిజమైంది.

### ఎస్సీలు ఛీకొట్టారు..

నా ఎస్సీలు, నా ఎస్టీలు అన్నారు... వారి కోసం ఏం చేశారు? 29 ఎస్సీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తే రెండు మాత్రమే వైసీపీ గెలిచింది.. మిగిలిన 27 టీడీపీ గెలిచిందింది. వైసీపీకి ఎస్సీలు బానిసలు కాదని.. నిరంకుశ, నియం తృత్వ, ప్రజా వ్యతిరేక పాలనను ఎస్సీలు ఛీకొట్టారని ఎన్నికల ఫలితాలతో అర్థం అవుతుంది. ఆ రెండు సీట్లు కూడా మా వారు చేసిన చిన్న పోరపాటుతో మీరు గెలిచారు. ఎస్సీలందరూ చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకున్నారు. ఇకన్కెనా జగన్ పరనింద మానుకోవాలి. ఏడుపుమొఖం పెట్టుకుని మాట్లాడితే దళితులు కరగరు.

### దళితులపై ఘాతుకాలు మరిచిపోరు

మాస్క్ అడిగినందుకు సుధాకర్‌ను చంపిన వాస్తవాన్ని మరిచిపోరు. ఇసుక దందా జరగుతుందని చెప్పినందుకు పోలీసుస్టేషన్‌లో వరప్రసాద్‌ను శిరోముం డనం చేసింది దళిత బిడ్డలు మరిచిపోలేదు. దళిత బిడ్డను వైసీపీ వర్గాలు మానభంగం చేసి పోలీసుస్టేషన్ ముందు పడేసింది మరిచిపోలేదు. మాస్క్ పెట్టుకోలేదని దళిత బిడ్డను కిరణ్‌కుమార్‌ను కొట్టి కొట్టి చంపింది మరిచి పోలేదు. నీ దొంగ సారాపై ప్రతాప్ మాట్లాడితే తెల్లారేసరికి చంపేసి ఉరేసుకు న్నట్లు చిత్రీకరించారు. పులివెందులలో దళిత మహిళ నాగలక్ష్మిని కొట్టి మానభం గం చేసి హత్య చేసింది మరిచిపోలేదు. వెటర్నరీ డాక్టర్ అచ్చెన్న హత్యను మరిచిపోలేదు. నకరికల్లులో గిరిజన మహిళను ట్రాక్టర్‌తో తొక్కించింది మా దళితులు మరిచి



పోలేదు. టంగుటూరు దగ్గర దళిత మహిళను చనిపోయే వరకు ట్రాక్టర్‌తో తొక్కించింది దళిత బిడ్డలు మరచిపోలేదు. చంద్రయ్య అనే వ్యక్తి జ్కె చంద్రబాబు అన్నందుకు పీక కోసి చంపింది మరచిపోలేదు.

### గవర్నర్ దగ్గరకు వెళ్లి కళ్లబొల్లి ఫిర్యాదులు చేస్తే నమ్ముతారా?

గవర్నర్ దగ్గరకు వెళ్లి కళ్లబొల్లి ఫిర్యాదులు చేస్తున్నారు. మాచర్లలో రావణ కాండను అప్పుడే మరచిపోయారా? నంగనాచిలా ఏ తప్పు చేయనట్లు చెప్పుకుం టారా? అమరావతిలో దళిత రైతులకు బేడీలు వేసి వీధుల్లో తిప్పింది మా దళిత బిడ్డలు మరిచిపోలేదు. చంద్రబాబు ప్రచార రథంపై ఉన్నా కూడా 307 పెట్టి వేధించారు. టీడీపీ అరాచకం చేయాలనుకుంటే వైసీపీ నేతలు ఎవరూ మిగల రు. అది మా పందా కాదు. మా అధినేత దానికి ఒప్పుకోరు. మా నాయకుడు ఒక్క కనుసైగ చేస్తే మీరు ఏమౌతారో తెలుసా? కౌంటింగ్‌లో రెండో రౌండ్‌కే మీ నేతలు పారిపోయారు. మీరు నేరాలు, ఘోరాలు చేశారు కాబట్టే రాష్ట్రాన్ని విడిచి పారిపోయే దుస్థితి వచ్చింది. మీరు గవర్నర్ వద్దకు వెళితే జనం నమ్ముతారా? ఇసుక, ల్యాండ్, మైనింగ్ దేనిని వదలకుండా దోచుకున్నారు. వంద గొడ్లు తిన్న రాబందులా.. మూతికి ఉన్న రక్తాన్ని తుడుచుకుని గవర్నర్ దగ్గరకు వెళితే నమ్ముతారా?

### అధికారుల లెక్కలన్నీ తేలాలి

కొల్లి రఘురామరెడ్డి, సునీల్‌కుమార్ వంటి డిప్యూటేషన్‌పై వచ్చి అరాచకాలకు సహకరించిన అధికారుల లెక్కలన్నీ తేలాలి. చట్టబద్ధంగానే వీరిపై చర్యలు ఉంటాయి. ఓట్లు వేయలేదని ఏడుపు మొఖంతో జగన్ మాట్లాడతున్నాడు. జగన్ రెడ్డి ఏం చేశాడని జనం ఓట్లు వేస్తారు. అందుకే దళితులందరూ ఏకతాటిపైకి వచ్చి ఓడిరచారు. జగన్ ముఖ్యమంత్రిత్వాన్ని అడ్డుపెట్టుకుని కోర్టులను కూడా తప్పుదారి పట్టించారు. సీబీఐ దాఖలు చేసిన 11 చార్జిషీట్‌లలో ఒక్కరోజు కూడా కోర్టుకు హాజరుకాలేదు. జగన్ రెడ్డి ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరు కావాలి. సీఐబీ ప్రతిరోజు విచారణ జరపాలి. రాష్ట్ర ప్రజలకు అనుమానం ఉన్నది జగన్ రెడ్డి. ఎందుకు ఇంత వెసులుబాటు కల్పించారో కోర్టు క్లారిటీ ఇవ్వాలి. ఆయన మీద ఉన్న 11 కేసుల్లో వెంటనే విచారణ చేపట్టి నిర్ధోషి అయి తే వదిలేయాలి. దోషి అయితే అరెస్ట్ చేయాలి. రాష్ట్ర ప్రజలు ఉత్కంఠతో ఉన్నారు. జగన్ రెడ్డి లోపలా.. బయటా అనేది. త్వరితగతిన న్యాయ విచారణ జరిపాలి. జగన్ ఇకన్కెనా మొసలి కన్నీరు ఆపాలి... జగన్ రెడ్డి భవిష్యత్‌లో చెల్లించాల్సింది చాలా ఉంది.

## వాలంటీర్ల వ్యవస్థలో మార్పులు

- ప్రతి గ్రామంలో ఐదుగురికే చోటు
- జీతం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు
- డిగ్రీ ప్రామాణిక అర్హతతో నియామకం
- కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వనున్న ప్రభుత్వం
- సర్పంచుల పరిధిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది
- ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది ప్రాతినిధ్యం

**అమరావతి:** కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక వాలంటీర్ల వ్యవస్థలో మార్పులు తీసుకొ చ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రతి గ్రామంలో ఐదుగురికి మాత్రమే చోటు కల్పించనున్నారు. జీతం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచను న్నారు. కొత్తగా వాలంటీర్ల నియామకం కోసం కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వనున్నా రు. డిగ్రీ ఉత్తీర్ణతతో వీరిని నియమించనున్నారు. గ్రామ పరిధిలోనే కాకుండా మండల పరిధిలో విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది వ్యవస్థ గ్రామ సర్పంచుల ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి గ్రామానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేయనున్నారు. ప్రతి నెలా పెన్షన్‌దారు లకు ఇచ్చే నగదు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది.



### వాసుదేవరెడ్డి నివాసంలో

## సీఐడీ సోదాలు

**అమరావతి:** బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి నివాసంలో రాష్ట్ర సీఐడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. జగన్ హయాంలో వైసీపీకి అనుచిత లబ్ధి చేకూరేలా భారీఎత్తున మద్యం సరఫరా చేశారని ఆయనపై ఫిర్యాదులు వచ్చాయి. నూతన మద్యం విధానం పేరుతో వైసీపీ నేతలకు లబ్ధి కలిగేలా పనిచేశారన్న ఆరో పణలు ఉన్నాయి. డిస్టిలరీలు అనధికారికంగా వైసీపీ నేతల చేతుల్లోకి వెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు విమర్శలున్నాయి. దీంతో సీఐడీ అధికారులు ఆయనపై దృష్టిపెట్టారు.





### చంద్రబాబు ప్రమాణస్వీకారం ముహూర్తం ఖరారు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న ఉదయం 11.27 గంటలకు ప్రమాణం చేయనున్నారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణస్వీకారానికి నరేంద్ర మోదీతో పాటు పలు రాష్ట్రాల సీఎంలు హాజరుకానున్నారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 08, జూన్ 2024

# తెలంగాణ నీళ్లను ఆంధ్రోళ్లకు తెగనమ్ముతున్న రేవంత్

- ఇరిగేషన్‌కు ఆదిత్యనాథ్‌దాస్ నియామకం దుర్మార్గం
- బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణను ఎండబెట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కారు కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి విమర్శించారు. ఇందులో భాగంగానే తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుడిగా ఆదిత్యనాథ్ దాస్‌ను నియమించారు. తెలంగాణకు వ్యతిరేకంగా ఆదిత్యనాథ్ దాస్ అనేకసార్లు కృష్ణ బోర్డుకు ఫిర్యాదులు చేశారు. తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టుల మీద రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. అలాంటి వ్యక్తిని రాష్ట్ర జలవనరుల సలహాదారుగా రేవంత్‌రెడ్డి నియమించడం దుర్మార్గమన్నారు.

తెలంగాణను శాశ్వతంగా బీడుగా మార్చేందుకు మన నీళ్లను ఆంధ్రాకు, అక్కడున్న తమ గురువుకు అప్పజెబుతున్నారు.

మరోవైపు.. చంద్రబాబునాయుడు తమకు కేంద్రంలో జలశక్తి మంత్రిత్వ శాఖ కావాలని ఇప్పటికే మోదీ దగ్గర అర్జీ పెట్టుకున్నారు. ఒక వేళ అదే జరిగితే.. అక్కడ గురువు, ఇక్కడ శిష్యుడు కలిసి తెలంగాణ నీళ్లను మింగేయడం పక్కా. మన నీళ్లకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తినే తెచ్చి తన దగ్గర పెట్టుకున్నారంటే ఇంత కంటే ఘోరం మరొకటి లేదన్నారు.

## తిరుపతి బీజేపీ నేత వరప్రసాద్ కంటతడి

**తిరుపతి:** బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వరప్రసాద్ కంటతడి పెట్టారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం.. చాలాతక్కువ మెజారిటీతో ఓడిపోయా. గతంలో జగన్, విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డిలకు సలహాలు ఇచ్చినా పెడచెవిన పెట్టా రు. గడిచిన ఐదేళ్లలో ప్రజాస్వామ్యం లేదు. అరాచక పాలన నుంచి కాపాడుకో వడానికి బీజేపీలో చేరినట్లు వ్యాఖ్యానించారు. ఏ సామాజిక వర్గానికి మోదీ, బీజేపీ అన్యాయం చేయలేదని, ఏపీకి ప్రత్యేక హోదాను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు.

## టీడీపీ దాడులపై జగన్ సంచలన నిర్ణయం

**అమరావతి:** ఎన్నికల్లో గెలుపు తర్వాత తమ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తున్నట్లు జగన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా సైనికులకు అండ గా ఉండేలా ప్రతి పార్లమెంట్ పరిధిలో కమిటీలు వేయాలని జగన్ ఆదేశించా రు. ఈ మేరకు శరవేగంగా కమిటీలను నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పా టు చేసిన ఈ కమిటీలు కార్యకర్తలకు అండగా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో ప్రస్తుత ఎమ్మెల్సీలు, పార్టీ ఎమ్మెల్యేల కు కమిటీలో స్థానం కల్పించారు.

## అంగన్‌వాడీ సమస్యలపై స్పందించిన తాతయ్య

**జగ్గయ్యపేట:** పట్టణంలో శుక్రవారం అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలపై జగ్గయ్య పేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చర్చించారు. సమస్యలు



తెలుసు కున్నారు. మీరందరూ నా అక్కాచెల్లెళ్లతో సమానం. మీకు ఏ సమస్య వచ్చినా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొ న్నారు.

## ఈ విజయం సత్తెనపల్లి ప్రజలకు అంకితం

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ
- స్వాగతం పలికిన అభిమానులు

**సత్తెనపల్లి:** శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా సత్తెనపల్లి గడ్డపై అడుగుపెట్టిన కన్నాకు అడుగడుగునా హారతులు, గజమాలలతో స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం సత్తెనపల్లి నియోజ కవర్గ ప్రజలకు అంకితం. మేం పాలకులం కాదు.. సేవకులం అని



నిరూపి స్తాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి అన్న నినాదంతోనే పనిచేశాం. ఎన్ని త్యాగాలు చేసైనా భావితరాల భవిష్యత్తు కోసం ముందు కెళ్లాం. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. 45.60 శాతం తెదేపాకు, 39.37 శాతం వైకాపాకు వచ్చాయి. అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనం, ఏది పడితే అది చేస్తాం అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. అవినీతి, అరాచకాలతో పనిచేస్తే ఇలాంటి గతే పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రాత్మక ఎన్నికలు జరిగాయి. 95 శాతం సీట్లు కూటమి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణని సత్కరించిన శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమ వేద పాఠశాల ఆశ్రమం వద్ద ఆశీర్వచనం అందిస్తున్న వేద విద్యార్థులు..

## కొడాలి నాని ఇంటి దగ్గర ఉద్రిక్తత

- తెలుగుయువత ఆధ్వర్యంలో ఆందోళన
- రాజకీయ సన్యాసం చేయాలని డిమాండ్
- రాళ్లు, కోడి గుడ్లతో దాడికి యత్నం
- అడ్డుకున్న పోలీసులతో వాగ్వాదం
- సహనం కోల్పోయిన సీఐ..
- కాల్చేసుకుందామని ఆగ్రహం

**గుడివాడ:** ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానంటూ ప్రకటించిన నాని మాట నిలబెట్టుకోవాలంటూ తెలుగు యువత నాయ కులు కొడాలి నాని ఇంటి దగ్గర పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత శ్రేణులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఒకానొక దశలో పరస్పరం కాల్చేసుకుందామని వన్‌టౌన్ సీఐ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు యువత నేత పొట్లూరు దర్శిత్ మండిపడ్డారు. పోలీసులను తోసుకుంటూ కొడాలి నాని ఇంటికి వెళ్లేందుకు యత్నించారు. అదే సందర్భంలో పోలీసులు, తెలు గు యువత శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొడాలి నాని ఇం టిపై రాళ్లు, గుడ్లు విసిరారు. జై చంద్రబాబు అంటూ టపాసులు కాల్చారు. డౌన్ డౌన్ కొడాలి నాని అంటూ నినాదాలు చేశారు.

**కౌంట్‌డౌన్ మొదలైంది: పొట్లూరి దర్శిత్**

చంద్రబాబు సీఎం అయితే రాజకీయ సన్యాసం చేస్తానని చాలెంజ్ చేశాడు. మాజీ ఎమ్మెల్యే నాని మాట నిలబెట్టుకోవాలి. శుభాకాంక్షలు చెప్పేం దుకు వచ్చాం. దమ్ముంటే బయటికి రావాలి. బొచ్చు పీకుతారా అన్నావ్.. వచ్చి మాకు సమాధానం చెప్పాలని పొట్లూరి దర్శిత్ నిలదీశారు. అధికారం లేకుంటే నీ బతు కు కుక్కలు చింపిన ఇస్తరి. ఎవరొస్తారు రండి అని రెచ్చగొట్టావు. నీ బతుకుకు చంద్రబాబు అవసరం లేదు. తెలుగు యువత వస్తే ఇంట్లో దాక్కున్నావ్. టీడీపీని నామరూపాలు లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలికావు. కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది..ఇది ట్రైలర్ మాత్రమే...సినిమా ముందుంది.

## జీవీ నివాసంలో కోలాహలం

- కూటమి నాయకులు, కార్యకర్తలతో సందడి
- హామీలు అమలుచేస్తానని ప్రజలకు భరోసా

**వినుకొండ:** ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు నివాసం దగ్గర శుక్రవారం నాయకు లు, కార్య కర్తలు, అభిమానులతో కోలాహలం నెలకొంది. 30,276 ఓట్ల అఖండ మెజారిటీతో గెలు పొందిన తమ నాయకుడిని కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గంలోని ఐదు మండ లాల నుంచి తరలివస్తున్నారు. దీంతో స్థానిక





కొత్తపేటలోని జీవీ నివాసం దగ్గర మూడు రోజులుగా పండుగ వాతావరణం నెల కొంది. ప్రజలకు జీవీ అభివాదం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

తనపై పెట్టిన బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా నని తెలిపారు. ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తానని చెప్పారు. విను కొండ పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అంద జేయడం, వరికపా డిసెల ప్రాజెక్టును పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తానని తెలిపారు.

## నేటి నుంచి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు

**మల్టీజోన్ 1, 2లో ప్రక్రియ - మొత్తం 18,495 మంది అర్హులు**

**హైదరాబాద్:** ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తెలంగాణ ప్రభు త్వం విడుదల చేసింది. పదవీ విరమణకు మూడేళ్ల లోపు ఉన్న వారికి తప్పనిస రి బదిలీ నుంచి మినహాయించారు. మల్టీ జోన్ 2లో హెచ్ఎం ప్రమోషన్, మల్టీ జోన్ 1లో స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌తో షెడ్యూల్ ప్రారంభం కానుంది. కోర్ట్ కేసులతో గతంలో ఈ ప్రక్రియ ఆగింది. టెట్‌తో సంబంధం లేకుండానే ప్రమోష న్లు కల్పించనున్నారు. శనివారం నుంచి ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ప్రారం భం కానుంది. మల్టీ జోన్ 1లో 8వ తేదీ నుంచి 22 వరకు 15 రోజుల పాటు బదిలీలు, పదోన్నతులు జరగనున్నాయి. మల్టీ జోన్ 2లో 8వ తేదీ నుంచి 30 వరకు 23 రోజులలో ప్రక్రియ పూర్తి చేయనున్నారు. మొత్తం 18495 పోస్టుల కు సంబంధించిన పదోన్నతులు కల్పించనున్నారు. 763 హెడ్ మాస్టర్ గ్రేడ్ 2 ప్రమోషన్‌లు, స్కూల్ అసిస్టెంట్ 5123 పోస్టులు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ 2130, భాషా పండితులు, పీఈటీలు 10,479 మందికి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పించనున్నారు.

## ఏక్ దిన్ కా సుల్తాన్ మిర్జా షంషేర్

**ఒక్కరోజు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా రికార్డ్**

**ఎన్నికల కోడ్ రోజు ఉదయం బాధ్యతలు..సాయంత్రానికి కోడ్**

**విజయవాడ:** స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న షేక్ అసిఫ్‌కు విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి అభ్యర్థిగా జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయించారు. ఖాళీ అయిన అయన స్థానంలో ప్రకాశం జిల్లాలో పేరొందిన రాజకీయ నాయకులు, విద్యాసంస్థల ప్రముఖులు మిర్జా షంషేర్



అలీబేగ్ నియమితు లయ్యారు. వైసీపీ అధినేతల్లో ఒకరైన వైవీ సుబ్బారెడ్డి స్వయంగా రంగంలోకి దిగి ఆఘమేఘాల మీద జీవో పొందగలిగారు. అయన నియామకం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే రోజుకు ఒక్కరోజు ముందు జరిగింది. జీవో విడుదలైన మరసటి రోజు అయన బాధ్యతలను స్వీకరించారు. సాయంత్రానికి ఎన్నికల కోడ్ వచ్చేసింది. కోడ్ అయ్యాక వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి మళ్లీ సీటులో కూర్చోవచ్చని ఆశపడ్డారు. ప్రభుత్వం మారడంతో నామినేటెడ్ పదవులలో ఉన్నోళ్లను దించేయాలని ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో మిర్జా ఆశ నెరవేరలేదు. కేవలం ఒక్కరోజు చైర్మన్‌గా రికార్డుల్లోకి ఎక్కారు.

## యుద్ధప్రాతిపదికన కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు

- ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారమే చేయిస్తున్నాం
- గత ప్రభుత్వం కమీషన్ల కోసం పనిచేసింది
- జ్యుడీషియల్ ఎంక్వయిరీ తర్వాత దోషులకు శిక్ష తప్పదు
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- హెలికాప్టర్‌లో బ్యారేజ్ మరమ్మతు పనుల పరిశీలన
- సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల సందర్శన

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి కావాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద జరుగుతున్న మరమ్మ తులను ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శుక్ర వారం పరిశీలించారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పెద్దపల్లి జిల్లా సుందిళ్ల వద్ద పార్వతి బ్యారేజ్‌ను సందర్శించి అక్కడి నుంచి జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అన్నారానికి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. మంత్రికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే స్వాగతం పలికారు. అక్కడి నుంచి సరస్వతి బ్యారేజ్‌కు చేరుకొని గ్రౌటింగ్ పనులు, సీసీ బ్లాక్స్ అమరుస్తున్న విధానాన్ని పరిశీలించి ఇరిగేషన్ ఈఈని పనుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మేడిగడ్డకు చేరుకు ఎల్ అండ్ టి విశ్రాంతిలో భవ నంలో మీడియా ప్రతినిధులతో మాట్లా డారు. అనం తరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో జరుగుతున్న పనులను బ్యారేజ్ దిగువకు చేరుకుని మొదటగా 17, 20 నంబర్ పిల్లర్ల దగ్గర గేట్లను పరిశీలించి అక్కడి నుంచి 20వ నెంబరు పిల్లరు వద్ద పగుళ్లు ఏర్పడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. పగుళ్లు ఏ విధంగా పూడ్చు తున్నారని ఎల్ అండ్ టి ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.

**పనుల వేగవంతానికి చర్యలు**

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ సిఫార్సుల మేరకు వర్షాకాలంలో నీటిని ఎగువకు ఎత్తిపోసేందుకు కుంగిన బ్యారేజీలలో జరుగుతున్న మరమ్మతులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్నారం ప్రాజెక్ట్‌లో 60 శాతం పనులు, మేడిగడ్డ్ లక్ష్మీ బ్యారేజ్‌లో 80 శాతం మరమ్మతు పనులు పూర్తి కావచ్చాయని చెప్పారు. సుంది ళ్ళలో మాత్రం పనులు నత్తనడకన సాగుతున్నాయని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిం చారు. పనులు నత్త నడకపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.



వర్షాలు రాక ముందే పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజ్‌ను నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టి, అన్నారంను ఆఫ్రాన్ కనస్ట్రక్షన్స్, సుందిళ్ల బ్యారేజ్‌ను నవయుగ కంపెనీతో మరమ్మతులు చేపిస్తున్నామన్నారు.

**కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యుడీషియల్ విచారణ నడుస్తుందని, ప్రస్తుతం బ్యారేజ్ మరమ్మతు పనులను తాము కొనసాగిస్తున్నామన్నారు. గతంలో విజిలెన్స్ ఎంక్వ యిరీ జరిగిందని, వచ్చిన నివేదిక ప్రకారం మాజీ ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్‌ను విధుల నుంచి తప్పించామని చెప్పారు. జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులకు శిక్ష తప్పదని తెలిపారు. 94 వేల కోట్ల అప్పుతో ప్రాజెక్టు కట్టి లక్ష ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని, పాల మూరు రంగారెడ్డికి 23,500 కోట్లు పెట్టి ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని, సీతారామ ప్రాజెక్టుకు 7 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వ లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం కమీష న్ల కోసం ఆశపడ్డారే తప్ప సీరియస్‌గా ఏ ఒక్క పని చేయలేదని ధ్వజమెత్తారు.

**కమీషన్ల కోసమే చేశారు..**

గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే తుమ్మిడిహట్టి దగ్గర 38 వేల కోట్లతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డీపీఆర్ సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టు పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కరెంట్ బిల్లే 10 వేల కోట్లు వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చుపెట్టి కమీషన్లు తీసుకున్నారని ధ్వజమెత్తారు. రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగులోకి తీసు కురావడానికి తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని మంత్రి తెలిపారు.

**జాతీయ హోదా అడగలేదు**

కాలేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదని గత ప్రభుత్వ నాయకులు తెలిపారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కలిస్తే అసలు జాతీయ హోదా కోసం వారు దరఖాస్తు చేయలేదని చెప్పారని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ జాతీయ హోదా కల్పించాలని కోరితే 60 శాతం నిధులు కేంద్రం నుంచి కల్పి స్తామని హామీ ఇచ్చారన్నారు. తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి వరకు గతంలోనే డిజైన్ చేశామని డీపీఆర్ ప్రకారం పనులు పూర్తి చేస్తామని ఆ విషయాన్ని తాము మేనిఫెస్టోలో కూడా ప్రకటించినట్లు మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రామగుండం, భూపాలపల్లి ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఠాకూర్, గండ్ర సత్యనారా యణ, ఓ అండ్ జనరల్ అనిల్‌కుమార్, ఓ అండ్ ఎం పరిపాలన నాగేందర్, క్వాలిటీ కంట్రోల్ సీఈ వెంకటరెడ్డి, ఈఈ తిరుపతిరావు, ఎల్ అండ్ టి, అస్కాన్, నవయుగ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 08, జూన్ 2024




## పుష్ప2 మళ్లీ అదే తప్పా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. పుష్పకి సీక్వెల్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది. పుష్పకి మించి బ్లాక్ బస్టర్ హిట్ ని ఈ చిత్రంతో సొంతం చేసుకోవాలని చిత్ర యూనిట్ గట్టిగా ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికి ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఆగష్టు మొదటివారం వరకు ఈ మూవీ షూటింగ్ జరగనున్నట్లు టాక్ వినిపిస్తోంది.

ఈ విషయంలో సుకుమార్ పుష్ప తరహాలోనే వర్క్ చేస్తున్నాడనే ప్రచారం నడుస్తోంది. సుకుమార్ మీద ఇండస్ట్రీలో ఉన్న పెద్ద కంప్లైంట్ ఆలస్యంగా షూటింగ్ చేస్తారని. అలాగే రిలీజ్ ముందు రోజు వరకు ఆయన మూవీ అవుట్ ఫుట్ మీద వర్క్ చేస్తూనే ఉంటారు. పుష్ప 2 విషయంలో కూడా సుకుమార్ అదే రిపీట్ చేస్తున్నారనే మాట వినిపిస్తోంది. రెండేళ్లుగా ఈ మూవీ షూటింగ్ కొనసాగుతోంది. పెర్ఫెక్షన్‌కి మారుపేరైన సుకుమార్ అవుట్ ఫుట్ విషయంలో అస్సలు రాజీపడరు. ఇప్పుడు పుష్ప 2 కోసం కూడా అలాగే షూటింగ్ కోసం ఎక్కువ టైం తీసుకుంటున్నారు. ఈ చిత్రం అయిన వీలైనంత తొందరగా కంప్లీట్ చేసి ప్రమోషన్స్ పై దృష్టి పెడతారని అందరూ భావించారు. అయితే ఆగష్టు 1 వరకు ఇంకా షూటింగ్ జరగనుందంట. ఈ లెక్కన చూసుకుంటే ఈ సారి కూడా సుకుమార్ ప్రమోషన్స్ కి పెద్దగా అందుబాటులో ఉండకపోవచ్చనే మాట వినిపిస్తోంది. పుష్ప రిలీజ్ సమయంలో కూడా సుకుమార్ కేవలం ప్రీరిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు. పెద్దగా ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. అల్లు అర్జున్ సినిమా ప్రమోషన్ భారం అంతా తీసుకున్నారు. అలాగే ఈ సారి కూడా పుష్ప 2 ప్రమోషన్స్ బాధ్యత అంతా అల్లు అర్జున్ మీదనే వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మరి ఇందులో వాస్తవం ఎంత అనేది తెలియాల్సి ఉంది. నిజానికి ఎప్పుడో మూవీ షూటింగ్ పూర్తయిపోతుందని అనుకున్నారు.

## జూన్ 19న 'మట్కా' కొత్త షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మేడిన్ పాన్-ఇండియన్ మూవీ మట్కా. పలాస ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వంలో రజనీ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ మూవీని హ్యూజ్ కాన్వాస్‌పై హైబడ్జెట్, టాప్ టెక్నికల్ వాల్యూస్ తో రూపొందిస్తున్నారు. జూన్ 19 నుంచి మట్కా కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో మ్యాసీవ్ సెట్‌ను నిర్మిస్తున్నారు. వరుణ్ తేజ్ 4 డిఫరెంట్ గెటప్‌లలో కనిపించనున్న ఈ చిత్రంలో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు, యావత్ దేశాన్ని కదిలించిన ఒక యదార్ధ సంఘటన ఆధారంగా కథ డిఫరెంట్ టైమ్స్ లో సెట్ చేయబడింది. త్వరలో మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లు మేకర్స్ తెలియజేస్తారు. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఓపెనింగ్ బ్రాకెట్ టీజర్ విడుదల చేయగా దానికి అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్ సినిమా ప్రిమైజ్ ని అద్భుతంగా చూపింది. నవీన్ చంద్ర, పి రవి శంకర్ వంటి కొన్ని ముఖ్యమైన పాత్రలను కూడా పరిచయం చేసింది. ఈ చిత్రానికి ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రాఫర్, జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి నటిస్తున్నారు.



## శుద్ధి అయోధ్యగా అనంతిక సనీల్‌కుమార్

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. గోవా, ఖాట్మండు మోఫిల్మ్ ఫెస్టివల్స్ లో రెండుసార్లు ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. మ్యాడ్ ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ హీరోయన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో ఆమె పాత్రను శుద్ధి అయోధ్యగా పరిచయం చేశారు మేకర్స్. చెమ్మగిల్లిన కళ్లతో కదులుతున్న కవితలా, నవ్వుతూ కనిపించారు. కళ్లకు మాస్కరా, చెవిపోగులు, నోస్ రింగ్ ఆమెను మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేశాయి. ఆమె సెన్సిబుల్ డాటర్, మంచి స్నేహితురాలు, అన్ కండీషనల్ లవర్, ఇంటెన్స్ మార్షల్ ఆర్ట్స్ స్టూడెంట్, ఇన్స్పైరింగ్ రైటర్, గ్రేస్ ఫుల్ హ్యూమన్ బీయింగ్. శుద్ధి అయోధ్య 19 ఏళ్ల నుండి 27 ఏళ్ల యువతి వరకు 8 సంవత్సరాల వ్యవధిలో విభిన్నమైన వ్యక్తులు, భావోద్వేగాలు, ప్రదేశాలను ఎక్స్ ప్లోర్ చేయడంలో8 వసంతాల ట్రాన్స్ ఫర్మేషన్ జర్నీని ప్రజెంట్ చేస్తోంది. ఆమె వ్యక్తిత్వం ఆమె పేరు శుద్ధిని ప్రతిబింబిస్తుంది, ఆమె జీవితంలోని ప్రతి అంశంలో 'స్వచ్ఛత' గా వుంటుంది. ఆమె మాటలు, ఆలోచనలు, పనులు, దయ, డిగ్నిటీ ని ప్రజెంట్ చేస్తాయి. ఆకట్టుకునే కోట్స్‌తో పాటు పోస్టర్‌లతో దర్శకుడు తన పొయిటిక్ సైడ్ ని చూపించాడు. టైటిల్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తూ అనంతిక ఫస్ట్-లుక్ పోస్టర్ 8 వసంతాల వరల్డ్ చూడాలని కోరుకునేలా చేస్తుంది.



## అశ్వత్థామగా యుద్ధానికి సిద్ధమైన అమితాబ్ బచ్చన్

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' భారీ అంచనాలతో కూడిన ట్రైలర్ విడుదలకు కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, మేకర్స్ మూవీపై వున్న ఎక్సయింట్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెలుతున్నారు. ఈరోజు, మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన అశ్వత్థామ అవతార్ లోఉన్న కొత్త పోస్టర్‌ను సోషల్ మీడియాలో లాంచ్ చేశారు. అమితాబ్ యుద్ధభూమి మధ్యలో నిలబడి, అస్త్రాన్ని పట్టుకుని, నుదిటిపై ఒక దివ్య రత్నాన్ని ధరించి, యుద్ధానికి సిద్ధంగా వున్నట్లుగా కనిపించారు. అతని వెనుక ఒక లైఫ్ సైజు వెహికిల్ తో పాటు కొంతమంది వ్యక్తులు నేలపై పడివుండటం గమనించవచ్చు. "అతని నిరీక్షణ ముగుస్తోంది... మూడు రోజుల్లో చ కల్కి2898ఎడి ట్రైలర్, జూన్ 10న విడుదల" అని సోషల్ మీడియాలో షేర్ చేశారు మేకర్స్. అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్ర మధ్యప్రదేశ్‌లోని నెమావార్, నర్మదా ఘాట్ వద్ద ఒక మ్యాసీవ్ ప్రొజెక్షన్ ద్వారా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నెమవార్, నర్మదా ఘాట్‌ల ఎంచుకోవడం గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది, ఎందుకంటే అశ్వత్థామ ఇప్పటికీ నర్మదా మైదానంలో నడుస్తాడని నమ్ముతారు. ఈ మూవీ, తన పాత్ర కోసం అభిమానుల్లో మరింత ఎక్సయిట్మెంట్ పెంచింది. 'కల్కి 2898 ఎడి' లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మల్టీలింగ్వెల్, మైథాలజీ -ఇన్స్ స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ ఫ్యూచర్ లో సెట్ చేయబడింది. ఈ చిత్రం 2024 జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.





## ది బర్త్‌డే బాయ్ టైటిల్ గ్లింప్స్

ఇప్పుడు రొటిన్ కథలకు కాలం చెల్లింది. అందుకే ఇప్పుడు కొత్త వాళ్లు కొత్త కంటెంట్‌తో వైవిధ్యమైన అప్రోచ్‌తో సినిమాలు తీస్తూ కంటెంట్ ఈజ్ కింగ్ అని నిరూపిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్‌టైనర్ రాబోతుంది. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం ది బర్త్‌డే బాయ్. బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్.. ఇద్దరూ ఫ్రెండ్స్ మాట్లాడుకుంటున్న ఫన్ని సంభాషణతో ఈ టైటిల్ గ్లింప్స్ ప్రారంభమై చిత్రంలో పాత్రలను పరిచయం చేస్తూ ఓపెన్ అవుతుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం. కంటెంట్‌తో పాటు మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం వుండబోతుంది. ఒక మంచి క్వాలిటీ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించడానికి ప్రయత్నించాం. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144